విడిపత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 1032141 ఫిబ్రవరి 24 వ తేది 1936 సోమవారము అర్ధ సం॥ చందా రూ౩

సంపుటము ౧౦ { తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ ఫాల్గుణ శు॥ ౨ సోమవారము. ౨౨ షవ్వాల్ ౧౩౫౪ హి. } సంచిక ౨౦

అబిసీనియా : అచ్చటిజనులు

వ్యాసకర్త

కొండపాక కనకయ్యగారు

అబిసీనియా ఇటలీలకు యుద్ధము జరుగుచున్న ఈసమయమున, అబిసీనియా చారిత్రిక భూగోళ పరిస్థితుల వించుక వివరముగ వ్రాయ ప్రయత్నించుచున్నాను.

మిశ్రితము అను నర్థముగల పదమునుండి అబిసీనియా నామము పుట్టినది; అందుచే అచ్చటి ప్రజల ఏకమత్యముసైత మీపదమువలననే గోచరించుచున్నది. ఇచ్చట పరిపాలకులు ప్రాచీన అమెహారి వంశజులు. అబిసీనియా ప్రాచీననామము ఏథియోపియాయని తెలియుచున్నది. ఇచ్చటి జనసంఖ్య యింతవరకు సరిగా తెలియరాలేదు. కాని అబిసీనియా జనసంఖ్య కోటిన్నర యని యూహింపబడుచున్నది. అందు లక్ష ముప్పదివేల ప్రజలు ముఖ్యపట్టణములోను, ముప్పదివేలు హరారులోను, ఇరువదివేలు డిరదావాలోను గలరు. దేశములో నంతటను పదివేల జనసంఖ్యగల వేరొక పట్టణము లేదు. దేశజను లెక్కువగా గ్రామములలో నివసించుచుందురు. చిన్న గ్రామములు అబిసీనియాలో హెచ్చు: అందువలన అచ్చట సైతము గ్రామ పునరుద్ధరణోద్యమ సమస్య బయలుదేరినది.

అబిసీనియాయందు వివిధజాతు లెట్లేర్పడిన వనుసమస్య యింతవరకు పరిష్కరింపబడలేదు. వీరిచరిత్రమంతయు నంధకారబంధురమైయున్నది. దండయాత్రికులు దేశీయులేకమగుటచే అబిసీనియాజాతి యేర్పడియుండవలయును. ఇచ్చటి జనులు మూడు సుప్రసిద్ధ జాతులలో నివసించుచున్నారు. ఈ జాతులు దేశ రాజకీయములం దత్యంత ప్రాముఖ్యతను వహించియున్నవి. పరిపాలకుడు అమెహారి వంశీయుడు. అబిసీనియనులన అమెహారులనియే భావము. అమెహారిభాషయే దేశభాష: ఈ భాషీయుల జనసంఖ్య ఏబదిలక్షలకంటె హెచ్చులేదు. వీరు స్థానికులకంటె కొంచెము నాగరికులును, [illegible] పురంగు గలవారును. వీరందరు, షవా, అమెహారా, టైగ్రి ప్రాంతములందు గలరు. అరేబియానుండి వలసవచ్చిరని ప్రతీతి. పర్వతమయ శీతోష్ణస్థితులందు తప్ప తదితరప్రాంతములందు నివసింపలేరు. అందుచేతనే అబిసీనియా దేశము పర్వతమయ శీతోష్ణస్థితి ప్రాముఖ్యత గలిగియున్నది.

రెండవ గొప్పజాతి గాల వంశీయులది. వీరి సంఖ్య ఏబదిలక్షలుండును. వీరు హామిటిక్ జాతీయులు. పదునారవ శతాబ్దమునుండి, వీరు దక్షిణ ప్రాంతములందు ప్రబలియున్నారు. వీరు మొదట స్వతంత్రులు: గత శతాబ్దమున అబిసీనియా చక్రవర్తి యధిపత్యము నంగీకరించిరి. వీరిసంఖ్య దక్షిణతూర్పునం దెక్కువ. వీరిలో కొందరు నాగరికులును, కొందరు అరసీ పర్వత ప్రాంతములో నివసించు ఆడవి జాతీయులు.

మూడవ గొప్పజాతివారు సోమాలీలును, డంకోలీలునుగలరు. వీరిభాషలు విభిన్నమైనను భాషాభేదములంత గాలేవు. వీరు ప్రాచీన [illegible] వీరిస్వభావము ఆటవికులుగను, [illegible] తెలియుచున్నారు. వీరిసంతతివరకు [illegible]

లు. సరిహద్దుపట్టున ప్రాంతములందలిజనులు సూడాను దేశీయులను బోలియున్నారు.

వ్యవసాయము పంటలు.- అబిసీనియా వ్యవసాయ నీటిపారుదలపద్ధతులు అతిప్రాచీనము. వివిధప్రాంతములందు, గోధుమలు, రబ్బరు, అరటిపండ్లు, కాఫీ, ప్రత్తి, పండించబడును. అంతర్దేశవ్యాపారము హెచ్చు; దిగుమతి సామగ్రులందు బట్టలుచేరియున్నవి. జపానీయుల వ్యాపార మిచ్చటఅభివృద్ధిలోనున్నది. కాఫీ, చర్మము, దంతములు ఎగుమతియగును. అబిసీనియా గను లెక్కువగలవని వినుటమాత్రమే.

గనులు:— పొటాషియము, అభ్రకము, సువర్ణము, ప్లాటినములవర్తకము అభివృద్ధిలోనున్నవి. కాని యవితక్కువగా త్రవ్వబడినవి. రాగి కిరసనాయిల్ నుగూర్చియు నెక్కువ వినబడుచున్నది.

ఆర్థికస్థితి:— అబిసీనియను లంత ధనవంతులునుగారు. ఆర్థికస్థితి యంతశ్లాఘనీయమునుగాదు. వీరియొద్దయొట్టి ఋణమునులేదు. దేశమునకంతటికి యొకబ్యాంకుగలదు; ఇదియు ౧౯౦౫ లో స్థాపింపబడినది. ఇచ్చటనాణెము వెండిలో జేయబడును. దేశధనము గొఱ్ఱెలపశువుల మందలు, ఇచ్చటి కొండలపై పెంచబడును వీనివెలలును కొనియాడదగినవి. ఒక ఎదువెల ౫-౬ రూపాయలు, గొఱ్ఱెవెల ౩-౪ అణాలు. భోజనసామగ్రి వెలలుతక్కువగానేయుండును.

పరిపాలనాపద్ధతి:— అచ్చటిచక్రవర్తి నిరంకుశుడు. పెక్కుసూబాలు. జిల్లాలు నేడును స్వాతంత్ర్యము గలిగియున్నవి. కానిదేశప్రశంస నుద్భవింప, చక్రవర్తి యాజ్ఞనుజవదాటరు. కేంద్రపరిపాలనమును బలవత్తరముగా జేయుటకు వివిధసూబాలలో మండలాధికారులు గలరు. ప్రస్తుతచక్రవర్తి పరిపాలనములో నెన్నియో మార్పులుగావించి, ప్రశంసనీయుడైయున్నాడు ఇచటపార్లమెంటుసైతముగలదు. చక్రవర్తి నిరంకుశుడైయున్నను, వర్తకవ్యాపారములందు, యుద్ధవిషయములందు పార్లమెంటుతో [illegible], ప్రతిశాఖకు వేరువేరుమంత్రులుగలరు. శాసనసభసభ్యులు అబిసీనియాయువకులు వీరుదేశాభివృద్ధికై సర్వవిధముల పాటుపడుచున్నారు. ఇందలి Virgilu gernal సుప్రసిద్ధుడు, ఇతడుసూడానునివాసి.

సైన్యవ్యవస్థ:— సైన్యవ్యవస్థయును శ్లాఘనీయముగాదు. ఇచ్చటి సైనికులు [illegible] సైన్య నాయకుల మండి శిక్షణ పొందుచున్నారు, అంతియగాక అచ్చటినాయకులు సైతము కొంతసైన్యముంచుకొందురు. కొనియుద్ధసైనికులకును, సాధారణకర్షకులకును సెట్టితారతమ్యముండదు. అబిసీనియనులు కొన్ని మెషిన్ గనులు, తోపులు, విమానములు గలిగియున్నను, యుద్ధపరికరములులేని హీను లవలయును

పూర్వచరిత్ర:— ఇచ్చటిచరిత్రకొంత ఆకర్షణీయము. ఒకప్పుడిది ఈజిప్టులో కలిసియుండెను. కాని అప్పుడప్పుడు యుద్ధవీరులు స్వతంత్రులయ్యెడివారలు: సామ్రాజ్యము పెక్కుభాగములందు విభజింపబడి యుండెను. ప్రథమమున స్థాపింపబడిన ప్రభుత్వమునకు అక్సమ్ ముఖ్యపట్టణమైయుండెను. ఏడవ శతాబ్దమువరకు చరిత్రలో నేమియును మార్పులు గలిగియుండలేదు. ఇచ్చటమొదట్ల ఫ్రుమెంటియస్ (Frumentious) క్రైస్తవమతప్రచారము గావించియుండెను. తర్వాతఅబిసీనియనులు అరేబియా ముస్లిముల దీక్షవహించిరి. తర్వాతగాలజాతీయులు దండెత్తిరి. పోర్చుగలురాయభారు లిచ్చటికి కరుదెంచియుండిరి. వీరును క్రైస్తవ మత ప్రచారమారంభించియుండిరి. వీరు గోండర్ (Gondar) ను ముఖ్యపట్టణముగ జేసికొని, వంతెనలు, మందిరములు నిర్మించిరి. కాని వీరు ౧౬౩౩ లో దేశమును వదలిరి. షావా, టైగ్రా, అమెహారుదీవములలో పరస్పరద్వేషాగ్నిలో మునిగియుండిరి.

౧౯ వ శతాబ్దమున యూరోపాఖండవాసు లాఫ్రికాను ప్రవేశించిరి. అట్టితరి దేశమంతయు చక్రవర్తి యేలుబడిలోనికి వచ్చెను. అప్పటినుండి, ఇంతవరకు పాలించినవారు, [illegible] డక్, మనేలిక్, ప్రస్తుత చక్రవర్తి రాస్‌ట్రాఫాన్ ప్రాముఖ్యులు, [illegible] డర్ అబిసీనియా ప్రథమచక్రవర్తి, ఇతడు అమెహారు, షావా ప్రాంతములనబిసీనియాలో గలిపియుండెను. మనేలిక్ అబిసీనియాను నేకరాజ్యముగా జేసెను. ఇతనికాలమందు ౧౮౯౬ ఇటాలీయులకు అడ్వాయుద్ధమునందు అపజయము గలిగియుండెను. యూరోపియనులుసైత మితనిని గౌరవించెడివారలు. ఇతడు ౧౯౧౩ వరకు పాలించెను. సామ్రాజ్యములో కలహము ప్రారంభమయ్యెను. చక్రవర్తి పౌత్రుండు మహమ్మదీయుడయ్యెను. ఇతడు గ్రేటువారులో జర్మనీకి సహాయమునుచేసియుండెను. వేరుల, ఇతడు సింహాసనమునుండి తొలగింపబడెను. ప్రస్తుతరాస్‌ట్రాఫాస్ చక్రవర్తి యయ్యెను (౧౯౩౦).

రాష్ట్రేతరుల సంబంధములు:— యూరోపియనులు అబిసీనియానుసైతము నాక్రమించుకొందురని యూహింపబడుచుండెను అట్లు జరుగలేదు. అబిసీనియాలో అంతఃకలహములు ప్రబలియుండ, ఆంగ్లేయులు, ఫ్రెంచివారు, ఇటాలీయులు సముద్రతీరప్రాంతముల నాక్రమించుకొనిరి. ౧౮౮౫ ఆంగ్లేయులతో సంధిజేసికొనెను. ఇట్లు ఉత్తర అర్ బేడియా ప్రాంతము సురక్షితమయ్యెను. ఇటాలీయులు సంధిని లక్ష్యపెట్టక అర్ బేడియాపై దండెత్త, ౧౮౯౬ లో ఆడోవచెంత ఇటాలీయులకు సంపూర్ణఅపజయము కలిగెను. ఆంగ్లేయులు, ఫ్రెంచివారు, ఇటాలీయులు, అబిసీనియాలో, యినుపదారిని రాజబాటల నిర్మింపప్రయత్నించిరి. అబిసీనియనులు నిరాకరించిరి. ౧౯౦౨ లో ఫ్రెంచివారి కనుజ్ఞ లభింప, ప్రస్తుత రైల్వేలైను జబూతినుండి అడిస్‌అబాబకు వేయబడెను. సానాసరోవరమునందు నావలు నడిపించుకొనవచ్చునను అనుమతి ౧౯౨౨ లో ఆంగ్లేయులకు లభించెను. ఆంగ్లేయులు, ఫ్రెంచివారు, ఇటాలీయులు త్రిమూర్తులవలె దేశము నాక్రమింప జూచుచుండిరి. ఇటాలీయులు ఆంగ్లేయులతో రాజీనామయును జరిగెను. కాని ఫ్రాన్సువ్యతిరేకించెను. ౧౯౨౩ లో అబిసీనియా లీగ్ ఆఫ్ నేషన్సు (League of Nations) లో చేర, యుద్యమము ప్రకటించెను. ౧౯౨౮ లో ఇటలీ అబిసీనియాలకు సంధిజరిగియుండెను, స్నేహసంబంధము లుండునని వచింపబడెను, కాని ద్వేషాగ్నిప్రబలి యుద్ధము ప్రారంభమైనది. యుద్ధము జరుగుచున్నది.

వైస్రాయివిమానపుపోటీలు

వైస్రాయిగారిపేర ఏర్పరచబడిన షీల్డుకై విమానముల ప్రయాణము

మద్రాసునుండి ౧౭-౨-౩౬ ప్రొద్దున ప్రారంభమైనవి. ఆసందర్భమున హకీంపేటలో మన నిజాంప్రభుత్వ పక్షమున డేరాలువేయబడి, భోజనవసతులుగూడా చేయబడెను. అక్కడికి ప్రభుత్వ ఉన్నతోద్యోగులుకూడ పోయియుండిరి. ౧౦౪ నుండి పోటీలోనున్న విమానములరాక ప్రారంభించినవి. ఒక్కవిమానము మాత్రము ౨౪ గంటలవరకు రానందున దానిసంగతి ఏమి తెలియలేదు.

ఒకడు రైలుక్రింద పడుట

గుల్బర్గ: ౧౭-౨-౩౬.

గుల్బర్గ ఉర్సు సందర్భమున జనులరాకపోకలు చాలా హెచ్చినను, స్టేషనులో రక్షకశాఖవారి వ్యవస్థ బాగానేయుండెను. జనా వేలకొలది ఎక్కుడిగే హడావుడిలో ఒకడు రైలుక్రింద పడెను. రైలుసిబ్బందివారి చాతుర్యమువల్ల, వెంటనే ఇంజను ఆపివేయబడగా వాని ప్రాణము దక్కినది.

లేఖలు

యాదవులు గొల్లలా?

గొల్లలు యాదవులా?

ఈ ప్రశ్నలలో నేకలను హస్తమశకాంతరం ఇదివరలోనే యీ సమస్యావిషయమై గొల్లవేషం [illegible] కలదని మనవిచేసి కొనియుంటిని [illegible] ఎందు [illegible] మనవిచేసికొనుచున్నాను. మైసూరు గజెటీయర్ లో కులాలచర్చ చేయుచు గొల్లలగురించి కొంత భాగం వ్రాసారు. అందు గొల్లలు రెండు విధాలవారున్నారు.

౧ ఊరు [illegible]

౨ కాడుగొల్లలు—అనగా అడవి గొల్లలని వారు వ్యాఖ్యానము చేసినారు.

మైసూరు రాష్ట్రములోని చితల్ దుర్గ జిల్లాలోని గొల్లల యాచారములను గురించి యిట్లు సెలవిచ్చినారు. "ప్రతిగొల్ల కుటుంబములోని పెద్దవాని భార్య తాను కాలకృత్యముల అర్పించినమ్మట తాను శుభ్రపరచుకొనగూడదట. ఈ యాచారమునకు విరుద్ధముగా నడిచినందున గుర్తేపనగా ఆకుటుంబము గొల్లమందలు నాశనమై పోవునట." ఇది మైసూరు జనాభా ౧౮౯౧ నావిలోనుండి యెత్తి వ్రాయబడినది. ఈ గొల్లలకును కృష్ణునికి యేమైనా యాదవులకును సంబంధముండెనా? అయితే యాదవులలో కూడ [illegible] 'లఘుశంక' కు పోకున్నను 'దీర్ఘశంక' కు పోయినప్పుడైనా కడుగకొనకుండునటి యాచారము కలవారై యుండిరని భారతభాగవత విష్ణుపురాణాదులందు మాకు దొరికిన ఒక తో [illegible] అని నేను నా వాదమును (ఇదివరలో వ్రాసిన చీటి ముందు వ్రాయబోవుచీటి) సంపూర్ణముగా నుపసంహరించుకొందును.

గొల్లలలో ఇంకను అనేక శాఖోపశాఖలనియు నీక్రింది విధముగా మైసూరు గజెటియర్ లోనున్నది.

(౧) ఎఱ్ఱగొల్ల — వీరు బ్రాహ్మణ పురుషునికి గొల్ల స్త్రీకిని జనించిన శాఖవారు.

(౨) అల లేక మేకలగొల్ల — వీరు మేకలను గొర్రెలను మేపువారు (అల అనగా ఆవుల అని అర్థముండును— నా భావ్యము) ఈ శాఖలయొక్క గోత్రములు కొన్ని యీ క్రింద నుదహరించుచున్నాను.

అగ్ని ఆవుల చింతల చెవుల గుండ్ల కుర్రం గొర్రెల గోరంట్ల కాకల కటారి మాగి నక్కల సద్దికూడు సేవల ఉల్లిపాయల వంకాయల—ఇత్యాదులు యాదవుల గోత్రములేయుండెనా? అయితే ఇవన్నియు తెనుగు పేరులేకండి. వీటికి సంస్కృత నామ గోత్రములైన యుండవలెను. ఉల్లిపాయల అనుటకు మారుగా లశునగోత్రము అనియు గొర్రెలకు అజలనియు చింతల అనుటకు తింత్రిణీయనియు, గుర్రం అనుటకు సైంధవంలనియు నుండవచ్చునుగదా. ఉక్తైన యాదవ శేఖరులకందరకు గాతున్న కృష్ణునికైనా యీ గోత్రములలో నేదైన ఒక గోత్రముండిన మరల నేను జితోస్మిఅని యనగలను.

మైసూరు గజెటియరునుండి ఇంకొక్క యంశము నుదహరించి యిప్పటి కీయంశమును పూర్తి చేయుదును.

ఎడమచేతి శాఖకే గొల్లలు చేరినవారైనందున పెద్దగొల్లవికి సహాయకారి (మదద్గార్) మాదిగవాడై యున్నాడు. "దీనిభావమేమి తిరుమలేశ!"

ఇది ఈ జాతియొక్క చరిత్రలో నొక ఘట్టము. పూర్వోదాహృత విషయములు యాదవులలో లభింపకుండిన ఈ యొక్క యంశమైనను లభించిన నేను గొల్లలందరను యాదవులేయని యొప్పుకొనవలసివచ్చు? మూర్ఖుడనా!

సారాంశము పాఠకులే నిర్ణయించగలరు. వ్యాఖ్యానమనవసరము. మరల అవసరమైనచో అది ముస్ముందు మనవిచేసికొందును.

ఇట్లు

భా. రామమూర్తి

కృష్ణాపత్రిక —మనసభలు

అయ్యా,

కొన్ని మాసముల క్రిందట భావకవి రామమూర్తిగారు కృష్ణాపత్రిక వైఖరి మనరాష్ట్రాంధ్రులయెడ యెట్లుండినది వ్రాసియుండిరి. వారు వ్రాసినట్లుగా ఈ సంవత్సరము కూడ నిదర్శనములు కనబడినవి. శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారి (అదే కృష్ణాపత్రికలో—రాష్ట్రేతరాంధ్రులలో సుప్రసిద్ధులని—పొగడబడినవారే) వంటి సుప్రసిద్ధ నాయకుల అధ్యక్షతలో ౧౦ ౦౦౦ మందితో కూడిన సభ—కాదు—మహాసభ మూడుదినములు జరిగి ౩౦ తీర్మానములు అంగీకరింపబడి రాష్ట్రీయ పత్రికలేకాక హైన్సు హిందూ వంటి బ్రిటిషిండియాలోని ఆంగ్లపత్రికలచేతను ఆంధ్రపత్రికాది తెనుగు పత్రికలచేతను నాదరింపబడి నిజాం రాష్ట్రములో నాందేడువంటి మరాట్వాడా భాగములో సహితము ఏజంట్లు పెట్టి పత్రికా ప్రచారము చేయుచున్న కృష్ణాపత్రిక ఏదో యొకరీతిమైన ధనికులుల్లల్లు చార్మినారు మినార్ యిచూటనుజూచి ఏడ్చుచున్న బీదశిశువునకు బొరుగులిచ్చి ఓదార్చినట్లు—"సిరిసిల్లలో నట మాడపాటివారను నొకమొగలాయి రాష్ట్రేతరాంధ్రుని అధ్యక్షతలోనట—మహాసభట—జరిగెనట—" అని మైన నాలుగుబంగారు అక్షరాలు ముద్రించలేదటగా కట్టా కట కటా!!

—చిత్రగుప్తుడు

వరకట్నములు

కాపుసంఘము

పైసంఘముయొక్క యువకులు, సంఘములో కొన్ని సంస్కారములు అమలులోనికి పెట్టవలయునని కృషిసలుపుచున్నారు. ప్రస్తుతము యువకులదృష్టి వరకట్నముల రూపుమాపుటయందు మగ్నమైయుండి వారమునకొక తూరి పెక్కురు కులసోదరులందు వీటిలకు పెల్లి మీటింగులు చేసియున్నారు. సంఘాధ్యక్షులుగానున్న శ్రీ అమరంరాజయ్యగారు యువకులుచేయుచుండు ప్రచారమునకు అత్యంత ఆదరభావమును చూపుచుండిరి. వారు ఆదర్శము కూడ చూపవలయునని కోరుచు కొందరు సంఘసభ్యులు వ్రాతమూలముగా విన్నపము జేసినట్లు తెలియుచున్నది. అనగా యిప్పుడు జరుగనున్న పైవారి రెండవకొమరుని వివాహములో వరకట్నము పుచ్చుకొనక సంఘమునకెంతయో ఆదర్శప్రాయులై శ్రేయమునుగూర్చుదురని సంఘమువారు అభిప్రాయపడుచున్నారు.

మరియు యువకుల పక్షమునకూడ అధ్యక్షులకు విన్నపము పంపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

ఇట్లు,

శికింద్రాబాదు } కార్యదర్శి
౧౭—౨—౧౯౩౬ } యువజన కాపుసంఘము

హంపీవిరూపాక్షస్వామివారి నైజాంసంచారము

శ్రీజగద్గురు శంకరాచార్య హంపీవిరూపాక్షస్వాములవారు కొప్పళంజిల్లా గ్రామములో బ్రాహ్మణబృందముచేత ప్రార్థించబడినవారై ౨౮—౧—౩౬ తేదీన యీగ్రామములో అద్దపాలకి వుత్సవముతో ప్రవేశించి భిక్షలు పాదపూజలు వగైరాలు శిష్యబృందమునుండి గ్రహించి వేదాంతోపన్యాసములు ప్రతిదినము జరిగించి తే ౧౧—౨—౩౬ దిన ప్రజలకు మంత్రాక్షతలు వగైరాలు యిచ్చి కుక్కునూరు గ్రామమునకు వెళ్లినారు. కుక్కునూరులో దేశముఖాలు, దేశపాండ్య వగైరాల ప్రార్థనచేత శిష్యాగ్రణులు యుండగలరు.

మన రాష్ట్రములో కచ్చేరీసెలవులు

అదృష్టవశాత్తు మనకు చాలా సెలవులుదొరకుచున్నవి. హిందూ మహమ్మదీయ క్రైస్తవ పార్సీ పండుగల సెలవు లందరికిని దొరకుచున్నవి. వానివివరము లిట్లున్నవి.

హిందువుల పండుగలవి—	౧౪
ముసల్మానుల	౪౧
క్రైస్తవ	౨
పార్సీ	౧
ఇతర	౭
మొత్తము—	౬౫

ఇవికాక ప్రతిజిల్లాలో ఉరుసులకని ప్రత్యేకము సెలవులు కొన్ని కలవు. అంతేకాక రంజాను నెలలో కచ్చేరీకాలము ౬ గంటలకు బదులు ౪ గంటలే కలదు. మరియు ఎండకాలములో ఒకనెల తక్కువ కాలము నిర్ణయమైనది. ఇవిగాక అప్పుడప్పుడు ప్రత్యేకసెలవులు దొరకుచుండును.

ఇట్లుండినను హిందూపండుగల విషయములో కొన్ని అవసరమైన పండుగలకు సెలవులులేవు. వామన నృసింహ బుద్ధ కూర్మాది జయంతులకు సెలవులేకున్న మానె. కాని నాగపంచమి అబ్రాహ్మణశూద్రాదులలో చాల ప్రాముఖ్యమైనది దీనికి సెలవులేదు. మరియు చాతుర్మాస్యములోని రెండేకాదశులును చాల ముఖ్యమైనవి తుదకు ఆషాఢైకాదశియు కార్తికైకాదశి యైనను సెలవుదినములుగా నుండవలెను. మరియు మహాలయము హిందువులకందరికిని ముఖ్యము అందు తుదిదినమును పితరుల అమాస అందురు. అది శూద్రాదులకు చాలముఖ్యము. రథసప్తమి భీష్మైకాదశియు చాల ముఖ్యమైన వ్రతదినములు. ఇవన్నిటికి సెలవులేలేవు. పైగా ఇప్పుడుండు కొన్ని సెలవులు సరియైనవికావు. శివరాత్రిపండుగ రాత్రియందు [illegible] జాగరణము చేసి మరునాడు పండుగచేసుకొందురు. జాగరణము రాత్రిజరుగును. కాని ఆనాడు సెలవిచ్చి మరునాడు కచ్చేరీపెట్టిన హిందూ నౌకరులు కచ్చేరీలో తూగుచుండవలసివచ్చెను. అదెట్లన్నగా చంద్రగ్రహణమునాడు ఒక్కొక్కప్పుడు (మొన్నటి గ్రహణమువలె) సగము రాత్రి వరకు మేలుకొని సాయంత్రమునుండియు ఉపవాసముండి మరునాడు కచ్చేరీలో ఎట్లుపని చేయవలెను. ఇంతేకాక వసంతపంచమి ఈదేశపు పండుగకాదు. ఉత్తర హిందూస్థానపు ప్రభువులకు కాయస్థులకు ముఖ్యమైనదేమో! కాని వారీ దేశములో వ్రేళ్లసంఖ్యవారు. మరియు నవరాత్రులు ౧౦దినములున్న హిందువులందరికి చాలముఖ్యము. వీటికి రెండేదినాలు. కాని మొహరముకు ౧౨దినాలు సెలవులున్నవి. ప్రభుత్వమువారీవిషయములో హిందువుల మత సాంప్రదాయముల కనుకూలమగురీతి సెలవుల ఏర్పాట్లు చేయుదురని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

భా. రామమూర్తి

'కళ' మాసపత్రికసంపుటము

ఎవరివద్దనున్నది?

అయ్యా,

౧౯౨౨ లో మద్రాసులో ప్రకటింపబడినట్టి "కళ" మాసపత్రికయొక్క ౧౨ సంచికలసంపుటము సురవరము ప్రతాపరెడ్డిగారికి నేను శ్రీకృష్ణ దేవరాయల ఆంధ్రభాషానిలయములోను బాలసరస్వతీ నిలయములోను ఉపన్యసించుటకై తీసుకొని వెళ్లియుంటిని. ఈరెంట నెచ్చటనో అదిపోయినది. ఎవరికైన దొరికియుండిన రెడ్డిగారికిగాని నాకుగాని అనుగ్రహింపగలరు.

ఇట్లు

మహమ్మదు ఖాసింఖాను

రాళ్ళవానచే గొఱ్ఱెలు మనుష్యులు చచ్చుట

సిల్వర్ జూబిలీవసూళ్లు

(ఒకవిలేఖరి)

గట్టు: ౧౪-౫-౪౫.—

గట్టుఅను గ్రామం గద్వాల సంస్థానములోనిది. ఈనెల ౭,౮,౯ తారీఖులలో పెదగండ్లవానకురియుటచే అలూరు, తుమ్మలచెరువు, మార్లబీడు మున్నగు గ్రామాలలో కొన్నిగొఱ్ఱెలు, అయిదారుమంది మనుష్యులు, ఇంకను పశువులు మృతినొందినవి. చెరువులు, కుంటలునిండి పైరు నష్టము లైనవి. ఈనష్టముల ననుభవించుచున్న రైతులు తమపన్నులను తగ్గించుదయ అధికారులకు కల్గునేమోయని కనిపెట్టుకొని యున్నారు. సిల్వరుజూబిలీ చందాలు క్రమప్రకారము వసూలు చేయబడుచున్నవి.

చిరుతపులిని చంపుట

శ్రీ యస్. యస్, రెడ్డిగారి ధైర్యసాహసములు

వైరా ౧౩-౪-౪౫ఫ:—వైరాకు మూడు మైళ్ళదూరములో రంగారావు బంజరుగలదు. ఆసమీపములోని గుట్టలలోగల ఒకచిరుతిపులి రాత్రి సమయములందు బంజరులోనికి వచ్చి మేకలను, పశువులను చంపి, రైతులను చాలాబాధించుచుండెను. అచ్చటిరైతులు ఈ చిరుతపులి బాధనుపడజాలక, ధైర్యోత్సాహ సమన్వితులను, రైతుజన శ్రేయోభిలాషులును అగు శ్రీ నారాయణరెడ్డి (అప్పాషీ మొహితిమీమూసా) గారికి తమ కష్టములనివేదించిరి. వెంటనేవారు తమమోటారులో అచ్చటికిపోయి, గత రాత్రి రాగం౧౦వేళ ఒకేదెబ్బకు దానిని చంపిరి. పులి ౫అ. ౭అం. పొడవుగి. ఈగుట్ల సమీపములో ఏడెనిమిది అడుగుల దూరములో ముఖాముఖిగా పోరాడి ఒకేదెబ్బకు పులిని కృతాంతపురమునకంపిన దొరగారి ధైర్యసాహసముల శ్లాఘనీయములు. ఇంకను ఈ పరిసరముల రెండుమూడు చిరుతపులులు తిరుగుచున్నటుల తెలియుచున్నది. దొరవారు వాటినిగూడ చేంపాడి. రైతుల నిరంతర కృతజ్ఞతాబద్ధుల చేసెదర ని యాశించుచున్నాను.

"ఒక రైతు"

గ్రామ సమాచారములు

అయ్యో! చింతపులుసా!

(స్వ.వి.)

కొలిపాక: ౧౫-౫-౪౫:—

ఈవారమంతయు వర్షాకాలమని చెప్పవచ్చును. పదిరోజులనుండి నిత్యము వర్షముకురిసినది. వడగళ్లు పడుటచే యీనిన వరిపైరులకును, మామిడిచెట్లకును నష్టముకలిగినది. ఈసంవత్సరము చింతలు కాయలేదు. కారణమెవ్వరేని పండితులు పరిశోధింపదగినదే. మామిడిచెట్ల పూత యీవర్షమువలన రాలిపోయినది. కాని గొఱ్ఱెమేకలకు పచ్చికపడినది.

చేర్యాల ప్రాంతమున వర్షముబాగుగ కురిసినందున చెరువులలోకి సగమువరకు నీరువచ్చినది. వర్షాకాలంలో నీరులేకను, యిప్పుడువర్షము పడుటచేతను, పైరులకు నష్టము సంభవించినది.

ఈప్రాంతములో కొన్ని గ్రామములలో పశువులు పెద్దరోగమువలన చనిపోవుచున్నవి. పశువుల డాక్టరు లేపట్టణముల యందున్నారో కాని మాపల్లెలకువచ్చు పాపమునకు పోలేదు.

పాఠశాల

స్థానిక బహిరామియా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈనెల ప్రారంభమున సెలవునుండివచ్చి పనిలోచేరినారు. ఇకముందైన పాఠశాల సక్రమపద్ధతులపై నిర్వహింప బడవచ్చును.

రాయచూరులో వ్యవసాయ ప్రదర్శనము

రాయచూరులో ఈసంవత్సరము వ్యవసాయప్రదర్శనము ౧ ఫిబ్రవరి రోజు జరిగినది. ఇది ఇంతకుముందే జరిగియుండవలసి యుండెను కాని జాగ్గిపాల్వళ్ళొము నిర్మాణముకతన ఆది ఆపబడియుండెను. ప్రదర్శనములో ప్రభుత్వ పశువైద్య, పరిశ్రమశాఖలుగూడా ఈపెడు పాల్గొన్నవి. ప్రదర్శనములో నవీన వ్యవసాయ పరికరములు ప్రదర్శింపబడి యుండెను. జిల్లాలోని దాదాపుఅన్ని తాలూకాలనుండియు రైతులువచ్చియుండిరి. వారికి భోజనసౌకర్యము లు చేయబడెను. అరోజు సాయంత్రము సహకారము పశువైద్యము, గ్రామముల ఆర్థికస్థితిపై చిన్నచిన్న ఉపన్యాసములు జరిగియుండెను.

మోటారు రోడ్డుదిగిచెట్లను విరుగగొట్టుచు ప్రయాణికునిపై పడుట

అతడు ప్రాణసంశయావస్థలో నుండుట

(స్వ. వి.)

పాల్వంచ: ౧౬-౫-౧౩౪౫ ఫ.

శ్రీఆళ్వారాయ ఆంధ్రభాషానిలయం

ఇన్సూరెన్సుకంపెనీ మేనేజరైన నాగభూషణరావుగారు సైంటికి శక్త్యానుసారము కొన్నిపొత్తములు యిచ్చుటకొగలనని వాగ్దానమొసగిరి, లివిన్యూయినస్పెక్టరైన పలివెలజానకిరామారావుగారు సంవత్సరము చందా రులయిస్తూ పాఠికమస్పది పుస్తకము ఉచితముగా యివ్వగలనని సెలవొసంగిరి.

మోటారు ప్రమాదము

మోటారు డ్రైవర్ల అజాగ్రతవలననో మరేకారణమువలననో యిల్లిందునుంచి బూర్గంపహాడుకు వెళ్ళేమోటరురోడ్డుపైన మోటరులకు ఎక్కువగా ప్రమాదములు జరుగుచున్నవి. మాసముక్రితం మోటారువలన ప్రమాదమైన గాయములుతగిలి బొల్లురామయ్యగారు మరణించిరి. వారిమరణాంతము పిమ్మట మరొకప్రమాదం జరిగినది. ఈ ౧౪-౫-౪౫ తేదీన సాయంకాలం నాల్గుఘంటలకు యీగ్రామమునకు అరుమైళ్ళదూరములోనున్న ముత్యాలమ్మపాడు గ్రామకాపు రైతులును యిక్కడి రైతులునుకలసి వివాహకార్యము ఈగ్రామములో జరుపుకునేనిమిత్తం పెండ్లికూతురిని తీసుకొని వచ్చుచుండగా. పాల్వంచకురెండుమైళ్ళదూరములో యిల్లిందునుండివచ్చు కారునుచూచి వీరలు అటుయిటూ సర్దుకొనుచుండగా, మోటరు (యిరువదిఅయిదు) ౨౫ ఫ్లూట్లు రోడ్డుదిగి చెట్లనువిరగకొట్టుచూ జోగయ్య అను రైతుమీదినుండి ముందుచక్రంపోయినందున జోగయ్యకు ప్రమాదమైన గాయములుతగిలినవి. కాబట్టి అతనిని బూర్గంపహాడు ఆసుపత్రికి తీసుకొనివెళ్లిరి. జోగయ్యపరిస్థితి అపాయకరముగావున్నట్లు తెలియుచున్నది. ౧౫-౫-౪౫ తేదీన సర్కిల్ గారు పోలీసు మంతజమునువచ్చి ఆస్థలమునుచూచి పంచనామా చేసుకొనినారు.

సనాతనుల గుసగుసలు

తొర్లపాటివారి సప్తాహములో సంస్కారులుచేరుట

మ. రా. శ్రీ. తొర్లపాటి వేంకటేశ్వరరావుగారు ఖమ్మంలో ఘనమైన సప్తాహము చేసినారు. ఈసందర్భమున సంస్కారులును భోజనమునకు వచ్చుటచూచి సనాతనప్రముఖులు గుసగుస లారంభించిరట. "ఏమిటది! ఆంధ్రమహాసభ (కాంగ్రెస్సు) వారు వచ్చారు. ఎట్లా! ఎట్లా!" అని అనుకొనుచుండగా కార్యకర్త బావమరుదులగు మ. రా. శ్రీ. నారాయణరావుగారువచ్చి స్పష్టముగా చెప్పినారట: "వంటబ్రాహ్మణులు సికింద్రాబాదువారు, వడ్డించువదిమేము, తినువదిమీరు, దీనికోసము ఇంత హడావుడిఎందుకు? ఖమ్మానికి ఎప్పుడునూ ఇదేనాగోల! కనుక దయచేసి, తామెల్లరు గడబిడచేయకుండా కార్యము నిర్విఘ్నముచేయదలచిన నమ్ముచున్నాను" ఇంటియజమానే ఈమాటలన్న తరువాత మౌనీభావమే శరణ్యమనుకొన్నారట. నెమ్మదిగా సప్తాహము జరిగినది.

నిజాంరాష్ట్రములో ప్రత్తిపంట

౧౯౩౪ ౩౫ సం॥ ప్రత్తిపంట అంచనా

(౧౯౩౩-౩౪తో అంతమగు ఐదేండ్లలో నిజాం రాష్ట్రములో ప్రత్తి పండు భూమి మొత్తము యావద్భారత దేశములో అది పండు భూమి విస్తీర్ణములో ... వంతు ఎకరములో ౧౫ పాళ్ళు వంతుగా యుండెను)

... అంచనా వేయబడిన దానికి ... [illegible]

నిజాం రాష్ట్రములో వేరుసెనగపంట

౧౯౩౪ ౩౫ సం॥ మూడవ అంచనా వేసి

(౧౯౩౪-౩౫తో అంతమగు ఐదేండ్లలో నిజాం రాష్ట్రములో వేరుసెనగ పండిన విస్తీర్ణము మొత్తము భారతదేశములో అది పండిన విస్తీర్ణములో ౧ వ పాళ్ళు ౩ పాళ్ళుగ నుండెను)

ఇదు వేరుసెనగ వేసిన విస్తీర్ణము ... ఎకరములు ... అంచనా ... [illegible]

—ఎదారెఖమా

నిజాంరాష్ట్రములో వరిపంట

౧౩౪౪ ౪౫ ఫసలీ ౩వఅంచనా

(౩౩ ...తో అంతమగు ఐదేండ్లలో ఈరాష్ట్రములో వరి పండిన భూమి విస్తీర్ణము మొత్తముమీద యావద్భారత దేశములో అది పండిన భూవిస్తీర్ణములో ... వంతులో ౧౧ పాళ్ళు వంతుగా నుండెను)

ఇది ౩వ అంచనా వేయబడినది ... [illegible]

కాలమాన నివేదిక

(కలనశాఖవారు ఈక్రింది తెల్పుచున్నారు)

౧౧ ఫిబ్రవరి ౧౯౩౫ తో అంతమగు వారము కాలమాన నివేదిక ఈక్రింద ప్రకటించుచున్నది ... [illegible]

పంటలు

కొన్నిభాగములలో రబ్బీకోతలు జరుగుచున్నవి ... [illegible]

ధరలు

గోధుమలు బియ్యము జొన్నలు ... [illegible]

సాయిబ్రాహ్మణ సమావేశము

౧౬-౫-౪౫ సాయంత్రము నాలుగుగంటలకు ఉస్మాన్ షాహీయందలి జంగ్లీబాగ్ సామందిరమునందు సుమారు మూడువందల నాయీ బ్రాహ్మణుల సమావేశము జరిగెను. పేర్కొనదగినవారలు శ్రీయుతులు హకీం నారాయణస్వామి, జంపాలరఘురాం (పూర్వము నాయీబ్రాహ్మణ సంఘముకార్యదర్శి)గామిగు పేట బాలన్న, ఉందాబజారు పాపన్న ఆవారి రామయ్య సికింద్రాబాదు రామయ్య, బొల్లారం దుర్గయ్యగారు, తోపుఖాన వీరయ్య జనపాల నారాయణస్వామి, గోయిందుబక్ష రాంచంద్రయ్యగారలు సభనలంకరించియుండిరి.

ప్రథమమున శ్రీయుత జంపాలరఘురాంగారు తమజాతి అభ్యున్నతికై పాటుపడుచుండెడి నాయీబ్రాహ్మణసంఘము ఎంతకాలముక్రింద టస్థాపింపబడినదియు, స్థాపితమైనవాటి అసంస్థ తమజాతికై ఎట్టికృషి చేయుచున్నదియువిపులము గవర్ణించిరి. పసుపులేటి అంజయ్యగారు ఒకానొకకాలమున అత్యున్నతపదవి యందుండి భారతదేశమునందలి ఇతరజాతులలో దేనికిని తీసిపోకయుండిన తమజాతి ప్రస్తుతమెట్టుల అఖిలభారత సంఘమునందలి చిదికిపోయిన అంగముగ పరిణమించినదో వివరించి, ఇతరజాతిసోదరులయెదుట నగుబాట్ల పాలగుచుంటిరని హెచ్చరించి తమలోని దురాచారములను వదలగొట్టవలెనని ప్రోత్సహించిరి.

విఠలరావుగారు మద్యపానదోషముల విషయమై వేస్తూచు, తమజాతివారలు చావు, పెండ్లి మొదలగు సమయములందు కల్లు సారాయి ఉపయోగమును విసర్జించుటకై చేయుచుండెడి ప్రయత్నముల వివరముల తెలుపుచు, సంఘముతరఫున ఇదివరకు జరిగిన ప్రయత్నముల ఫలితముగ నగరమునందలి వివిధభాగములలో తమజాతియందలి సుమారు రెండువందల ఎటు... ములు ఇట్టిదురాచారమును పైన విశదపరచిన సమయములలో ముందెన్నడును ఉపయోగించకుందుమని శపథముచేసిరనియు, సభికులందరిని ఇట్టిప్రతిమును చేయవలసినదని ప్రార్థించిరి. ... యపడిరి. ఉందా బజారునందలి తమ... పెద్దలందరును శ్రీయుత పాపన్న ఆవారిరామయ్య, నాయబు బొబయ్య మరియు రంగయ్య

మ. ఘ. వ. ప్రభువుగారి ప్రయాణము

మఘవ నిజాంప్రభువుగారు మార్చి ౨౮వ తేదినాడు ఢిల్లీకి బోవుటకు ప్రయాణ మగుదురనియు, ఢిల్లీలో రెండువారములుండి, కడపటివారములో మగల ఇచటికి తిరిగివత్తురనియు అనుకొనబడుచున్నది.

హెడ్జాజుయాత్రికులకు హెచ్చరిక

మక్కా-మదీనాలకుపోవుయాత్రికులు కొందరు డబ్బు చెల్లించవలసియుండి జహాజులో ఆపివేయబడిరని ఇండియాప్రభుత్వమువారు తెలుపుచున్నారు గనుక మక్కా-మదీనా యాత్రికులందరును చెల్లింపవలసిన మొత్తములను జెంబడియుంచుకొనుటకు హెచ్చరింపబడుచున్నారు.

హాదీగారికి గౌరవము

ఇంగ్లాండుకుపోవు క్రికెటుజట్టుకు మిస్టర్ ఎస్ ఎం హాదిగారు కోశాధిపతులుగా నియమింపబడిరి.

ఈపదవిపై సహాయమే నేజరను బొంబాయిలోజరిగిన క్రికెటుబోర్డు సభలో కోశాధిపతిగా నియమించిరి. కాని అందరు హాదిగారికి పక్షమునే బలపరచినందున వారు తమపేరునువాపసుదీసికొనిరి.

గారలు ప్రబలయత్నముల మూలమున ఈదురభ్యాసమును విసర్జింతుమని లిఖితపూర్వముగ వ్రాసియిచ్చిరనియు తెలిపిరి. వీరానందగారు ఉపన్యసించుచు తమసంఘముతరఫున ఇదివరకు రెండు రాత్రిపాఠశాలలు స్థాపింపబడియుండెననియు, అవిప్రోత్సాహములేక మూసివేయుటకు వచ్చుచున్నవనియు తెలిపిరి.

ఈ ఉపన్యాసానంతరము సభికులందరును ఇకముందెప్పుడు చావుపెండ్లి సమయములందు పెద్దల మొదలగు కాలములందును అనాదిగ నుపయోగింపబడుచుండెడి కల్లు సారాయి మొదలగు మద్యపానముల తేకుండెదమని లిఖితపూర్వముగ శపథముల జేసిరి.

అంటువ్యాధుల నివేదిక

ఫిబ్రవరి ౧౯-౩౬తో ముగియువారము

ఈవారములో హైద్రాబాదు నగరములో ప్లేగు గతివంటికలిగినను ఫిగుగ ప్లేగుచే మరణించిరి. పంచలగూడలో ఒకరు, మొగల్పూరలో ఇరువురికి శాహిచబుత్రా, శంకర్ బాగు గుల్జారు హౌసు... జార, నూరుఖాన్... లలో ఒక్కొక్కరికిని ప్లేగుతగిలెను. శంకర్బాగుదగ్గర సింగపూర్... ప్లేగు తగిలిన ఒకరు ... అస్పత్రికి పంపబడిరి.

ప్లేగుఎలుకలు పదింటిలో దొరకెను.

... ప్లేగు ... వేయబడెను ... జాగ్రత్తకూడ ...

పరిసరగ్రామములలో ప్లేగు లేకుండెను. కలరా, అమ్మవారు మొదలు ... లినవారు ... అస్పత్రికి రాలేదు.

గోలకొండపత్రిక

యువ నామ సం॥ ఫాల్గుణ శు॥ ౭

సోమవారము

మాఫీలు అవసరము

ఈసాల (ఫస్లి) మొదటి రెండవ వారములలో రాష్ట్రములో అనేక ప్రాంతములలో ఘోరమైన వడగండ్ల వానలచే పైర్లు, పంటలకేగాక [illegible] వులకును విపరీతనష్టము సంభవించినట్లు వార్తలవలన తెలియుచున్నది అంతేకంతకు ఎక్కువ ఘోరమైన వార్తలు తెలియవచ్చుచున్నవి ఇంతవరకు వరంగల్లు, సిరిసిల్ల, ఆసఫాబాదు, నిజామాబాదు, బీడు, ఔరంగాబాదు, ఉస్మానాబాదు తాలూకాలలో ఈ వడగండ్లవానలు పడినట్లు తెలిసినవి ౧౧ ఫర్వర్దికి ౧౭ తేదికి అంతమగు వారములో కాలమాన పరిస్థితులను తెలుపు ఏదాదెషుమారి శాఖ వారి నివేదిక యు వరంగల్లు, మెదకు, నల్లగొండ, ఔరంగాబాదు, బీడు, పర్భిణీ, గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరు జిల్లాలలో అనేక ప్రాంతములలో రాళ్లవాన కురిసినట్లును, కోతకువచ్చియున్న రబ్బీపైర్లకు ఈవర్షములచే నష్టముసంభవించినట్లును తెలుపుచున్నది పంటలు కోతలకు వచ్చియున్న ఈసమయములో [illegible] సరాసరి ౧" అంగుళముల వర్షము కురియుట నష్టకారకము గాదా!

రైతులు, వ్యవసాయకులందరును విలపించుచున్నారు కొంతకాలము ధాన్యములకు ధరలు పడిపోయినందువలన వారలెంతో కష్టపడుచు [illegible] సమయములందు, వారలస్థితి పన్నులభారకారణముచే మరీహీనము గాకుండునట్లు [illegible] యుటకై ప్రభుత్వము [illegible] సహాయ [illegible] యుండెను [illegible] నొసంగివలసివచ్చుట ప్రభుత్వమువారికి కష్టమనిపించవచ్చును, ఇట్టి మాఫీలను గ్రహించుట తప్ప [illegible] చుటచేతను, వ్యవసాయకులు ఎన్నడెవరు ప్రభుత్వమువారి దృష్టి తమ ప్రస్తుత కష్టములపై పడునా అని ఆశతో నిరీక్షించుచున్నారు మన ప్రభుత్వమువారును సమర్థులగు ఆర్థిక మంత్రిగారి నాయకత్వమున సకల ప్రపంచమును బాధించి, ఎన్నెన్నియో ప్రభుత్వములయొక్క ఖజానాలకు దెబ్బవేసిన ఆర్థికదుస్థితినికూడ ఎదుర్కొని, రైతులకు మాఫీల నొసంగియు, పన్నులను హెచ్చించకనే ఆదాయమునుండి కొంత మిగుల్చుకొను పద్ధతిని నిలుపుకొనగలిగినారు కనుక ప్రభుత్వమువారు రాష్ట్రకోశమునకు అతిముఖ్యుడగు రైతునకీ కష్టకాలమున తోడ్పడుటకు ముందువెనుకచూడనివియేమేమనుకొనుచున్నాము ఈసమ్మకముతో ప్రభుత్వమువారు రాష్ట్రమంతటనుపై జెప్పిన వడగండ్లవానలచే పంటలు, పైర్లు, ఫలవృక్షములు నష్టముపొందుటవల్లను, పశువులు మరణించుటవల్లను వ్యవసాయకులకు కలిగిననష్టపరిస్థితిని విచారించి కనుగొని అట్టినష్టములను సుఖముగా దాటుటకు తగినమాఫీలను అనుగ్రహింతురు గాక యని కోరుచున్నాము

స్త్రీపునర్వివాహ శాసనము

శాస్త్రములన్నిటికి మానవజీవితమే విలువయైనది

యస్ కె హోమ్‌గారిశాసనము ఒప్పబడవలయునని కోరుట

అమృతబజారు పత్రికలో శ్రీశైలేంద్ర కుమార ఘోషగారిట్లు వ్రాయుచున్నారు —

నాచే గావించబడిన సూచనల ప్రకారము, 'విధవలు కన్యలగాక విధవలనమాత్రమే పెండ్లాడవలయున'ను శాసనమును, శ్రీమాన్ కుమారఘోషుగారు భారతశాసనసభలో ప్రవేశపెట్టుటకు నోటీసు నిచ్చియున్నారు ఇదిపునర్వివాహముల వ్యాప్తికెంతేని సహాయ్యము చేయగలదు సామాన్యముగా దేశసోదరులును ముఖ్యముగా భారతశాసన సభాసభ్యులను ఈశాసనమువిషయమున తమ సానుభూతిని, సహాయమును ప్రకటించుటకు వారిదృష్టికి దెచ్చుచున్నాను

విధవలు విధవలనుదప్ప కుమారికలను పెండ్లాడకూడదని శాసనముద్వారా కొన్ని సంవత్సరములు నిర్బంధింపబడిననేగాని హిందూసమాజము స్త్రీపునర్వివాహములనాచారముగా స్వీకరింపదు దీనిమూలమున వైయక్తిక స్వాతంత్ర్యమునకు భంగముకలిగించు నుద్దేశ్యములేదు మన వివాహములలో వధూవరుల కొండొరుల చేరుకొను స్వాతంత్ర్యమేలేదు ఈవిషయమంతయు అంగీకరించినదియే ప్రభుత్వమువారి జోక్యమువలన దురదృష్టవతులగు కన్యకలకు సమాజముచే గలిగింపబడుచున్న కాఠిన్యమునుండియు విధవలకు ఘోరాన్యాయమునుండియు విముక్తి కలుగగలదు

వితంతువివాహములను ఖండించుటకు శాస్త్రాధారములు చూపుచున్నవారికినే చెప్పునదేమంటే అన్నిశాస్త్రములకన్న సౌఖ్యమానవ జీవితమే యెక్కువ విలువగలిగియున్నది మేమొకానొక మానవధర్మము నొనరించుటయందు శాస్త్రములు మాకు సహాయపడనిచో అవి లేకుండనే మేమాపని నొనర్చుకొనెదము

సహపోవు నాచారమునుండి తప్పింపబడి విధవస్త్రీ పెనములోనుండి కుమ్ములోబడిపోయినట్లైనది వారుతమ మృతభర్తల చితులపైననే మరణించియుండినవారి యావజ్జీవదురవస్థలగియుండెడిది గతశతాబ్దములో సతిపోవుటనాపుటలో జూపించిన పట్టుదలనే యిప్పుడుగూడ గలిగియుండుటకు మనశాసన సభాసభ్యులను ప్రార్థించుచున్నాను

నగరాభివృద్ధి సంఘపు ఒకశాఖ ఎత్తివేయబడుట

ఇదివఱకు నగరాభివృద్ధి సంఘమునందు రెండుశాఖలుండెడివి మొదటిశాఖకు మహా అబ్దుస్సమదుగారును రెండవదానికి శ్రీ చందూలాలుగారును డివిజనల్ ఇంజనీయర్లుగా నుండిరి పని తక్కువగానున్నందున ఒకశాఖ నెత్తివేయవలయుననియు [illegible] ఆలోచించుటకై ఉపసంఘ మేర్పడినదనియు తెలియుచున్నది ఆలోచనపైన త్వరలో ఈ ఉపసంఘమువారు రిపోర్టు చేయగలరు

"బంగారు పంజరములందు ఉండుచిలుకలు"

మనసోదరీమణుల దురవస్థ

డిసెంబరు మాసాంతమున త్రివేంద్రమునందుజరిగిన మహిళామహాసభా విషయమున తన యభిప్రాయములను దెలుపుచు మిస్ మూరియల్ లిస్టర్‌గారు "మ్యాంచెస్టరు గార్డియన్" పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు —

తన యతమానుల కోర్కెలకు విరుద్ధముగా తనయిరువురు బిడ్డలతోగూడ, దాదాపువారము దినముల ప్రయాణమొనర్చి మహాసభలో పాల్గొనిన ఒక సోదరీమణి స్త్రీలదాస్యటంకమును తీసివేయుటకై యొసగిన యుపన్యాసము, తక్కినవానికన్న యెక్కువ పరిణామకారకముగనుండినది తానసుభవించుచున్నట్లు బాల్యవివాహముల కలనికష్టములను బాలికలికముందనుభవించకుండ జేయవలయునని యామె వాదము

"మాభర్తలు తమబంగారు పంజరములందు బొమ్మలవలె విజ్ఞానార్జనమునకు పరిమితావకాశముగల యిండ్లయందే యుంచగోరుచున్నారు మేమాబంగారు పంజరములలో బాధలనుభవించుచున్నాము వారన్యాయమొనర్చినప్పుడు తప్ప, నాభర్తగారిని గారితలిదండ్రులను [illegible] మించుచున్నాను ఇరువది సంవత్సరములవఱకు తేనసుభవించిన బాధలు శ్రీకృష్ణునిమ్రోల తమ ప్రాణమునకన్న మా సోదరీమణులను బాట్లు కొనియున్న మాఘాచారములు మూఢనీతియొక్కయు బంధనములను త్రెంచుటకు నాలోని యాధ్యాత్మికశక్తి ప్రేరేపించుచున్నది"

సిరిసిల్ల తాలూకావార్తలు

రాళ్లవానచే చేలు, తోటలు, గొఱ్ఱెలు నాశనమొందుట

గత మంగళవారంరాత్రి ఉరుములు మెరుపులు గాలిచేకూడుకొన్న రాళ్లవాన ఈదిగువ గ్రామముల పరిహద్దులపైన కొట్టి వారిని దుఃఖసాగరమున ముంచినది వంతడుపుల, కటుకూరు, సిర్లవంచ గాలిపల్లి జెవారిపేట, నరసక్కపేట పొత్తూరు మున్నగు గ్రామాదుల ప్రత్తిచేండ్లను మిరపతోటలను, పరిపాలపులను గొఱ్ఱెమేకల నుధ్వంసముజేసినది ఇకగూరదూర గ్రామములలోనెంత నష్టమైనదో తెలియదు ప్రత్తిచేండ్ల ఆకులు కాయలు పువ్వులు సమూలముగాత్రెంచబడి కట్టెలుగూడ విరిగినవి మిరపతోటల గతియేమన కాయలు పండ్లుపూర్తిగ రాలి చెట్లువిరిగినవి పరిపాలము [illegible] తునకలు తునకలై బురదలో గప్పినవి జవారుపేట గ్రామమున ౧౨౦ మరణించినవి నరసక్కపేటలో ౫౦ మరణించినవి పొత్తూరులో ౩౦, సీర్లవంచలో ౪౦ గొఱ్ఱెలు, 3 పశువులుమరణించినవి వస్లూరులో ౨౦ గొఱ్ఱెలవరకు మరణించినవి ఇంకనితరగ్రామాదులలో నెన్నియో గొఱ్ఱెలుమరణించవచ్చును పైగ్రామాదులలో అనేకపక్షులు తమతమగూళ్లు గుడ్లు పిల్లలతో సహాక్రిందబడి చచ్చినవి ఇండ్లపైని గూనపెంకులుగూడ పగిలి నూఱుపైనుండి క్రిందపడినవి రైతులుచాల కష్టములకు పాలైనారు

ప్రభుత్వప్రకటన

ఫెడరేషనుకు సంబంధించిన కార్యముల నిర్వహణమునకై క్రొత్త కార్యదర్శి కార్యాలయమొకటి ప్రారంభింపబడునని స్థానిక స్థానికేతరపత్రికలలో ప్రకటింపబడినవార్తలు ప్రభుత్వము వారిదృష్టి నాకర్షించియున్నవి.

ప్రభుత్వపక్షమున నీవిషయమున ప్రకటింపబడువఱకు ప్రజలు ఓపికతో నుండుటకు గోరబడుచున్నారు నాగపూరు[illegible] శ్రీ [illegible] మెహతాగారు క్రొత్త కార్యాలయమునకు కార్యదర్శిగా నియమింపబడినారని ప్రకటింపబడిన వార్త పూర్తిగా సత్యేతరమైనది.

జమానతుజప్తుచేయబడుట

అప్పీలు కేసుతీర్పు

ఇదివఱకొకకేసులో రాజా [illegible] బహదురు సర్ బన్సీలాలు మోతీలాలుగారు ప్రతివాదిని హాజరుంచుటకు ఏడున్నరలక్షల రూపాయల జమానతు దాఖలుచేసియుండిరి కాని పేషీనాడు అతడు హాజరు కానందున శ్రీ రాజాబహదురుగారి జమానతు జప్తుచేయబడెను దానిపై శ్రీవారికుమారులు (శ్రీవారు మొకద్దమాతీర్మానముకాకపూర్వమే దివంగతులైరి) దానిపై హైకోర్టులో మురాఫాచేసియుండిరి న్యాయమూర్తులు నవాబు మిర్జాయార్జంగు బహదురు నవాబు జీవన్‌యార్జంగు బహదురుగారలు ౧౫ [illegible] నాడు పైమురాఫాను ఖర్చులతోకూడ కొట్టివేసిరి

ఈమొకద్దమాలో ఓమానర్ బ్యారిష్టరుగారును (అలహాబాదు,) కే ఆర్ వైద్యాఅడ్వొకేటుగారును [హైద్రాబాద్] శ్రీ రాజాబహదురుగారి పక్షమునను గోపాలరావుగారు అడ్వొకేటు ప్రతిపక్షులవైపునను వాదమును నడపియుండిరి

టిక్కెట్లులేని ప్రయాణీకులచే రైళ్లకు కలిగిన నష్టము

అసెంబ్లీలో రైల్వేబడ్జెటునుగురించి చర్చించినపుడు రైల్వేలకు చీఫ్‌కమిషనరగు సర్ గత్రీ రసెల్‌గారు టిక్కెట్లులేకుండ అనేకులు రైళ్లలో ప్రయాణముచేయుచుండుటచే సంవత్సరము ౧కి రూ ౫౦ లక్షలు నష్టముకలుగుచున్నట్లు తెలిపిరి ఈనష్టమును తప్పించుటకై రైల్వే అధికారులుశాసనము చేయవలసినదిగ బహుకాలమునుండి కోరుచుండిరిగాని ఇండియా ప్రభుత్వమువారు శాసననిర్బంధము చేయుటకుముందు ఇతరోపాయములను చూడవలసినదిగ [illegible] కానినష్టముయింకను అధికమగుటచే ఇపుడు ప్రభుత్వమువారు శాసనము చేయదలచియున్నారని రసెల్‌గారు తెలిపిరి


[illegible] సం॥ డైరీ

ప్రచురణకర్తలు, శ్రీ వి రామదాస్‌రావు నారాయణగూడ డిపో, హకీం జనార్దన్ కంపెనీ హైద్రాబాదు దక్కన్ ఈడైరీ మాకార్యాలయము నలంకరించినది

ఉద్యోగవిషయములు

నవాబు అస్టరుజంగు బహదరుగారి పెద్దకుమారులైన అహమదలీగారు ఎం ఏ ఎల్ ఎల్ బి (అలీగ్) ఎల్ ఎల్ బి ఆనర్సు (లండన్) ఎల్ ఎల్ ఎం (లండన్) బ్యారిష్టరుగారు, దివానీఖ్వాలో సువ్వంహాజంగా ప్రభువుగారి ఫర్మానానుసారం నియమింపబడిరి ఇకఇదివరకు సువ్వంనాయిబుగానున్న సయ్యదుమహమ్మదు వస్తగీరు సా॥ పర్భనిజిల్లాలోని కలమ్నూరుకు మార్చబడిరి.

డాక్టరు సయ్యదలీ సా॥ ఎం. బి, బి ఎస్ అసిస్టెంటు హెల్తుఆఫీసరు, సదాశివపేటనుండి ఉస్మానాబాదుకు మార్చబడిరి



లెఫ్టినెంటు యల్.యన్ మెహతాగారు [హైద్రాబాద్ మొదటి ఇంపీరియల్ సర్వీస్ లాన్సర్‌కు సంబంధించినవారు] [illegible] నుండి [illegible] గారి [illegible] నియమింపబడియున్నారు

నైజాం ప్రభుత్వ ప్రకటన

వ్యవసాయక విషయములలో సలహాను సహాయమును కోరువారు సదరు సహాయమును ఏ అధికారికి వ్రాయవలెనో తెలియక సరియైనవారికి వ్రాయక పోవుటచేత వారికి తగు సహాయము లభించుటలేదని తెలియవచ్చినది ప్రభుత్వమువారు ప్రతిజిల్లాయందును వ్యవసాయాధికారులను ఏర్పాటు చేసియున్నారు వ్యవసాయకులు తమ కేదైన సలహాగాని సహాయముగాని కావలసివచ్చినప్పుడు తమతమ జిల్లాల వ్యవసాయాధికారులకు వ్రాసి ఆట్టి సహాయమును వెంటనే పొందవలెను ప్రజలందరకు తెలియుటకై ప్రతిజిల్లా వ్యవసాయాధికారి యొక్క స్థానము హోదా మున్నగు విషయములు నీక్రింద వివరింపబడినవి —

సంఖ్య		తాలూకా పేరు	జిల్లా పేరు	అధికారిస్థానము	అధికారిహోదా
		౧ పశ్చిమ తెలంగానా			
౧	అ	నిజామాబాద్	నిజామాబాద్	నిజామాబాద్	వ్యవసాయాధికారి
		బోధన్			(అఫ్సరె జిరాఅత్)
		బన్సువాడ			
	ఆ	ఆరమూరు	నిజామాబాద్	ఆరమూరు	
		కామారెడ్డి			
౨	అ	మెదక్	మెదక్	మెదక్	
		ఎల్లారెడ్డి అందోలు			
	ఆ	కల్వకుర్తి ఎద్దిపేట		హిమాయత్ సాగర్	
	ఇ	బాగాత్	బాగాత్		
	ఈ	నాగర్ కర్నూల్	మహబూబ్‌నగర్	మహబూబ్‌నగర్	
		కల్వకుర్తి			
		మహబూబ్‌నగర్			
		పంగ			
		౨ తూర్పు తెలంగానా			
౧		కరీంనగర్	కరీంనగర్	కరీంనగర్	
		హుజూరాబాద్			
		పర్కాల్ సిరిసిల్ల			
౨		నలగొండ	నలగొండ	భువనగిరి	
		భువనగిరి			
		జనగాము			
		సూర్యాపేట			
౩		వరంగల్	వరంగల్	వరంగల్	
		ములుగ్			
		పాఖాల్			
		పాల్వంచ			
౪		ఖమ్మంమెట్టు మధిర	వరంగల్	ఖమ్మంమెట్టు	
		ఎల్లార్			
		మహబూబాబాద్			
		గోదావరి ప్రాంతము			
౧		పర్భని	పర్భని	పర్భని	
		జింతూర్			
		హింగోలీ బస్మత్			
౨		ఔరంగబాద్	ఔరంగబాద్	ఔరంగాబాద్	
		జాల్నా			
		అంబాద్			
		భోకర్దన్			
౩		బీర్ మోమినాబాద్	బీర్	బీర్	
		మంజ్లేగావ్			
		కర్ణాటక ప్రాంతము			
౧		గుల్బర్గా అంద్రోలా	గుల్బర్గా	గుల్బర్గా	
		షాపూర్ షోరాపూర్			
౨		కొడంగల్ సేడమ్		కొడంగల్	
		యాదగిరి చించోలి			
౩		ఉస్మానాబాద్	ఉస్మానాబాద్	తుల్జాపురం	
౪		బీదర్, ఉదయగిరి	బీదర్	బీదర్	
		నిలంగ జనవాడ			
౫		రాయచూర్	రాయచూర్	రాయచూర్	
		మాన్వి అలంపురం కుష్టగి			
౬		లింగసూగూర్	రాయచూర్	లింగసూగూర్	
		దేవదుర్గ			
౭		గంగావతి సిసింధునూర్		గంగావతి	

ఇట్టి ఆఫీసరులు లేని ప్రాంతాలవారు తమ ప్రాంతములయందలి వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరకు (నాయిబ్ నాజిములకు) వ్రాసుకోవలెను రాష్ట్రములో నలుగురు డెప్యూటీ డైరెక్టరులు కలరు వారివారి నామాలు ఈ క్రింద వివరింపబడినవి

౧ వ్యవసాయ శాఖ డెప్యూటీ డైరెక్టరు (పశ్చిమ తెలంగానా) హిమాయత్ సాగర్ హైద్రాబాద్.

వీరిక్రిందనున్న జిల్లాలు —అత్రాఫ్‌బల్దా బాగాత్, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాదు

౨ వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు [illegible] తెలంగానా [illegible]

వీరిక్రిందనున్న జిల్లాలు వరంగల్లు కరీంనగర్ నలగొండ ఆదిలాబాద్

౩ వ్యవసాయ శాఖ డెప్యూటీ డైరెక్టరు (గోదావరిప్రాంతము) పర్భని

వీరిక్రిందనున్న జిల్లాలు — పర్భని నాందేడు ఔరంగాబాదు బీడు

౪ వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు (కర్ణాటక ప్రాంతము) రాయచూర్

వీరిక్రిందనున్న జిల్లాలు —రాయచూర్ ఉస్మానాబాదు గుల్బర్గ బీదర్

ప్రభుత్వప్రకటన శాఖాధికారి అనుమతిని

జి డి మెహకరి.

అసిస్టెంట్ డైరక్టరు.

చిలుకలగూడలో అంజుమన్ ఇత్తేహాదుల్ముసల్మీన్

చిలుకలగూడలో మహమ్మదీయ సంస్కారసముఖ ప్రారంభోత్సవము డా॥ సహమ్మదు ఆలీపాషాగారి యధ్యక్షతక్రింద ౨౩వ ఫిబ్రవరి నాడు సాయంకాలము జరుపుటకు నిశ్చయింపబడియుండెను

లాలాగూడ రైల్వే పనివాండ్ర సమ్మె

సమ్మెలో చేరినందున తొలగింపబడిన లాలాగూడ రైల్వే వర్కుషాపు పనివాండ్రను తిరిగి యుద్యోగమున ప్రవేశింపనిచ్చుటకు ముందు ఏజెంటుగారి గష్తీయుత్తరువాను సారము విచారణ సల్పుటకు ౨౪–౨౫–౨౬ ఫిబ్రవరి తేదులు నిర్ణయింపబడినవని తెలియుచున్నది

శివరాత్రి యుత్సవములు

సికింద్రాబాదులోని కె ఇ యం హాస్పిటలు ముందరనున్న పంచముఖీ హనుమద్దేవాలయమునందు శివరాత్రి యుత్సవము జరుపబడినది అందు గమనింపదగిన ముఖ్యాంశమేమన బెంగుళూరులోని గొప్ప హనుమద్భక్తురాలగు శ్రీమతి యోగినీ అమ్మగారు పాల్గొని యున్నారు

రసూల్పురాలోని ఆంజనేయ భజనసమాజముపక్షమున నుత్సవము జరపబడి సుమారు మూడువందల బీదల కన్నదానము చేయబడినది ఈయుత్సవమున హరిజనసోదరులు గూడ నత్యుత్సాహముతో పాల్గొనిరి

మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ

మైకంపెనీయొక్క రజతసంవత్సరపు మహాజనసభ (జనరల్ బాడీ మీటింగు ఈ ఫిబ్రవరి ౨౫వ తేదినాడు మధ్యాహ్నము ౧ గంటకు జరుగును

మైకంపెనీవారు వారొక క్రొత్తసంవత్సరపు క్యాలెండరు పంపినారు

బజారు ధరలు

దడువైరాముని గారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

౨౨—౨—౧౯౪౫ వ

		పల్లా 1కి రు అ పై
బంశీ గోధుమలు		౧౩౪–౧౪౫
గోధుమలు జెలాల్క మొ॥		౧౧౫–౧౨౫
బియ్యముదొడ్డువి మొ॥		౧౨౧–౧౩
నాణెరము బ్రొత్తవి		౧౩–౧౪౫
డిటో పాతవి		౧౫–౧౬
కిచిడీసాంబారులుకొత్తవి		౧౫–౧౫౫
రామసాగరాలుకొత్తవి		౧౩–౧ ౫
బిహోడీలు మొదలు		౧౭–౨౫
కందులు	పెద్దవి	౭–౭౫
కందిపప్పు	పెద్దది	౧౨–౧౨౫
ఎచ్చపెసలు		౯–౯౧
పెసరపప్పు		౧౪౧–౧౪౫
నల్లపెసలు		౭–౭౧
మినుములు		౭౧–౭౫
మినప పప్పు		౧౩౫–౧౪
ఉలవలు		౫౫–౬౧
జొన్నలు		౭–౭౫
శిరి సెనగలు		౧౧౧–౧౧౫
సెనగలు	కొత్తవి	౯౬–౯౧
వుప్పు		౧౨౧–౧౨౫
తేవుడు		౩౧–౩౫
పల్లగింజలు		౬–౭
ఆలచందలు		౭–౭౧
ఆనుములు		౪౫–౬౫
ఒటానాలు		౭–౪౫
తెల్లనువ్వులు		౨౧–౨౨౫
బెల్లము		౧౧౫–౧౨౧
ఎఱ్ఱ చక్కెర		౧౪–౧౩
తెల్ల చక్కెర	కోరంకి	౧౨౧–౧౨౫
మదరాసుచక్కెర	,,	౧౪౫–౧౪౫
వేరుసెనగ	చిన్నవి	౧౫–౧౬౫
పసుపు		౧౫–౧౪౫
మిరప కాయలు మొదలు		౧౭–౨౩
చింతపండు క్రొ॥ మొ॥		౨౩–౨౯
మెంతులు మంచివి 16 సేర్లకు		౨౧–౨౫
అల్లం	12సేర్లకు మొదలు	౧౫–౨
నెయి	40 సేర్లకు	౪౦–౪౧
వుల్లిగడ్డ	పల్లా 1కి	౬–౭

ఆయుర్వేదము.

స్త్రీలకర్తవ్యము

మల్లంపల్లి భైరవమూర్తిగారి
కొన్నిచెమోహా అనుభవములు

ఆంధ్రయువతీమండలియాజమాన్యమున
ఉపన్యాసము

ఆంధ్రయువతీ మండలి యాజమాన్యమున మలకపేటయందు ౧౧-౨-౩౬ నాడు శ్రీమతి సీతాలక్ష్మిగారి భవనమున అనేక వైద్య గ్రంథకర్తలును, పండితులునగు శ్రీ మల్లంపల్లి భైరవమూర్తిగారు "స్త్రీల ఆరోగ్యవిధులు" అనుగూర్చి ఉపన్యసించిరి.

"ఇప్పుడు ప్రపంచమందున్న అన్ని వైద్య విధానములలోను ఆయుర్వేదమే అతిప్రాచీనమైనది. వేదకాలమునాటికే మనవారు ఆయుర్వేదమును కనిపెట్టిరి. ఇంతేగాక అశ్వగంధి, ఉసిరికేశి మొదలైన ఔషధులను దేవతాప్రభావముగలవానినిగా వర్ణించియున్నారు. చరకసంహిత, భాస్కర సంహితకూడ అతిప్రాచీన గ్రంథములు. కనుక అతి ప్రాచీకమైన ఈవైద్యవిధానము బహుసౌకర్యమై, మామూలుజనులందరికినికూడ అందుబాటు నందుండునట్లు గల్పింపబడినదగుటచేత, స్త్రీలుగూడ ఈవైద్యమును ఎక్కువగా తెలిసికొనవచ్చును. గృహనిర్వహణవిధానమంతయు ప్రస్తుతకాలమున స్త్రీలయందేగలదుగనుక ప్రతిగృహిణియు తప్పక కొంతవరకు గృహవైద్యమును నేర్చుకొనియున్నచో చాలా లాభముగలదు.

స్త్రీసంఘమునకు తగినంతమంది స్త్రీవైద్యులు గాంధీయం లేకపోవుటచేతను, సామాన్యమైన చిన్నచిన్న వ్యాధులుగూడ ముదిరి దీర్ఘవ్యాధుల క్రింద పరిణమించుచున్నవి. కనుక ప్రతిస్త్రీయు తగినంత వైద్యమును నేర్చుకొనియున్నచో తమకుటుంబములందు గల్గినవ్యాధులను అంకురమునందే నివారింపగల్గి, తామారోగ్యముగా నుండుటయే గాక దేశమునకు దృఢమైన సంతానమునుగూడ సమర్పింపగలరు. స్త్రీలు, ముఖ్యముగా, గృహిణులు నేర్చుకొనుటకు ఆయుర్వేదవైద్యమంత సులభమైన, చౌకైన, వీలైన వైద్యమింకొకటి లేదు."

ఒకసారి జయంతిరామయ్య పంతులుగారికి కాలిలో ముల్లువిరిగి కాలంతా వాచింది దానికి వారు మదరాసువెళ్లి ఆపరేషన్ చేయించారు. కాని ముల్లు ఒకచోటఉండడం ఆపరేషన్ ఒకచోట చెయ్యడం జరుగడంచేత ఏమితగ్గలేదు. ఇదేవిధముగా మూడు అపరేషనులు జరిగినను వారుతగ్గలేదు చివరకు వారింటిలోఉన్న ఒక ముసలమ్మ ప్రోద్బలంచేత మెంతిపిండి కట్టుకట్టగా రెండుకట్లలో చీము తీసి పోయిముల్లు బయటికివచ్చింది.

ఇద్దరు తురకవాళ్లు పోట్లాడుకొనుటలో ఒకని చేతిలోని కత్తి మరిఒకని చేతికి తగిలి గాయపడి, వాచిపోయి, ఆసుపత్రికితీసుకపోగా, డాక్టరుగారు చెయ్యి సమూలంగా నరికివేయవలెనన్నారు. అప్పుడు నేను నయంచేస్తానని చెప్పి సీమ రూకవిడి ఆకు కట్టుకట్టేసరికి మూడుకట్లతో శుభ్రంగా నయమయిపోయింది.

ముఖ్యముగా స్త్రీలకు పనికివచ్చు సర్వవ్యాధినివారణోపాయములు "స్త్రీజన కల్పవల్లి" అనుగ్రంథమునందు వ్రాసిపెట్టినాను అపుస్తకమును చదివి చాలామంది స్త్రీలు ఇప్పుడు స్వయంగా వైద్యం చేసి జీవితంగూడ గడుపుకుంటున్నారు. అపుస్తకము ఇప్పటికి ౬౦౦౦ (ఆరువేల) ప్రతులు అమ్ముడుబోయినవి.

ఆంధ్రయువతీమండలికి
క్రొత్త అధ్యక్షురాలు

ఇదివరకు ఈమండలి అధ్యక్షురాలుగానున్న డా॥ లక్ష్మీనరసమ్మగారు చీదరునకు ఒదిలీమీద వెళ్లిపోవుటచేత వారిస్థానమున శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారిని అధ్యక్షురాలినిగా నియమించుకొన్నాము.

ఇట్లు,
సీతాకుమారి
(కార్యదర్శిని)

ఆంధ్రవిశ్వకళాపరిషత్తునకు మరల కట్టమంచి రామలింగారెడ్డిగారు

౧౯ ఫిబ్రవరినాడు ఆంధ్రవిశ్వకళాపరిషత్తు యొక్క సిండికేటు సమావేశము వాల్తేరులో జరిగెను. ఇదివరకు ఒకవార్త సర్ యస్ రాధాకృష్ణగారు వచ్చేఅక్టోబరులోనో జనవరిలోనో ఆక్స్ఫర్డు విద్యాపీఠమందు ప్రాచ్యమతాచార్యులుగ చేరుటకు పోవుదురని తెలియుచున్నది. కాని రాధాకృష్ణగారు మే నెల ఆరంభములోనే ఇక్కడినుండి వెళ్లిపోదలచినట్లు తెలిసి సిండికేటు సమావేశములో ఎలుకరచి పెట్టి సమావేశమున మార్చి ౨వ తేదికి నిర్ణయించిరి. ఇపుడు మరల కట్టమంచి రామలింగారెడ్డిగారిని రాధాకృష్ణగారి స్థానమున వైస్ ఛాన్సెలరుగ నియమించుటకు యత్నములు చేయబడుచున్నవి. రామలింగారెడ్డిగారు ఇదివరలో ౧౯౨౬ మొదలుకొని ౧౯౩౦ వరకు వైస్ ఛాన్సెలరుగ పనిచేసి అటుపిమ్మట ౧౯౩౦లో శాసనసభలో ఘనవిజయము ప్రభుత్వమువారు అవలంబించిన పద్ధతి చాల కఠినముగానున్నదని తన అగ్రహమును వెల్లడించుటకై తనపదవికి రాజీనామా నిచ్చియుండిరి.

ఆంధ్రవార్త ఎందుకు ఆగిపోయెను?

వాస్తవకారణము బైటపడుట

ఆంధ్రవార్త ఆగిపోయినందుకు కారణము ఇదివరలో జిల్లామేజిస్ట్రేటు ఆపత్రికనుండి రు ౨ వేలు ధరావత్తు కోరుటచే ఆధరావత్తు కట్టలేకపోవుటవలన ఆపబడియుండెను. కాని ప్రభుత్వమువారికి తెలియగా తాము అట్టి ధరావత్తు కోరినమాట అసత్యమని తెల్పియుండిరి. మరి ధరావత్తు కట్టవసినదని అజ్ఞాపత్రము వ్రాసి పంపించిన దెవరో దొంగగా ఉండవలెను. అది దొంగ వంతకము గలిగియుండెనని యునైటెడు ప్రెస్సువార్త చెప్పుచున్నది. ఎవడో అవమానముగా వ్రాసి శిశుహత్యాపాతకమునకు ఒడిగట్టినట్లున్నది. ఇంకను తెలియుటలేదు.

విద్యార్థులకు గాంధిమహాత్ముని బోధ

గాంధిమహాత్ముడు ఇటీవల అబ్బుల్ గఫారు ఖాను దెనుగడా బజబ్బులతర్వాత వారు అహమదాబాదులో గుజరాతు విద్యాపీఠ విద్యార్థులు ప్రారంభించిన ఫిబ్రవరి ౧౯ వ తేది మొట్టమొదటి హరిగోపాల్ వ్యాఖ్యానము గావించిరి. విద్యార్థులు ఎంతో దూరములనుండి వచ్చియుండినవారు మరియు వారు అట్లు వచ్చుటచే వారి తల్లిదండ్రులకు తోడ అసౌకర్యము కలిగియుండునదనియు కాబట్టి ప్రతివిద్యార్థియు తన గ్రామమునకు పోయి అచ్చట తన యావజ్జీవము గ్రామ క్షేమముల అభివృద్ధికై పాటుపడుచు ఆదర్శప్రాయమైన గ్రామసేవ చేయవలెననియు మగుడ్ల కొరకు వలసి నూలు తామే వడుకుకొనవలెననియు సత్యమును అహింసను విడరాదనియు బోధించిరి.

గాంధిగారు ౧౯ వ తేది రాత్రి బార్డోలీ పోవదలచిరి. బార్డోలీలో రెండురోజులుండి ఫిబ్రవరి ౨౩ వ తేదివరకు వార్ధా కు పోవచ్చును. అక్కడ ఒక వారముండి సాలిబీలో ఒకవారము గడపి అక్కడ అఖిల భారతగాంధీ సేవాసంఘ సమావేశములో పాల్గొని మరల మార్చి మూడవవారములో ఢిల్లీకి పోదురు.

డాక్టర్లు గాంధిగారిని పరీక్షించి ప్రయాణము చేయవచ్చునని రి.

యుద్ధమునకై ఇటాలీయులు ౨౪ కోట్లు మంజూరు చేసిరి

రోమ ౧౯—౨ ౩౬

తూర్పు ఆఫ్రికాలోని యుద్ధపు అసాధారణ వ్యయము కై ౧౯౩౫—౩౬ సంవత్సరమునకు ౨ కోట ౫ లక్షలు మంజూరు చేయబడినవి. ఇందు నాలుగింటమూడుభాగములు యుద్ధవ్యయము కును మిగిలిన ఒకపాలును డినికులకు కుటుంబములకు ఆదరము పైవేతనములిచ్చుటకును ఇతరసైన్యములపైన వ్యయపరచుటకును నిర్ణయించినది.

మరల సర్వపక్ష సమ్మేళన యత్నము

మునసల్మానులు అధికసూత్రమునం సమ్మేళనకు అనుకూలురుగ నున్నారు.

ఇపుడు ఢిల్లీలో హిందూముసల్మాను నాయకులు అనువురు తమతమ నుండి వచ్చియుండుటచే వారందరను కలిసికొను అవకాశము చిక్కినదని మరల హిందూముసల్మాను సమ్మేళనముకై ప్రయత్నములను చేసినబాగుండునని ఆలోచన పుట్టినది. ఆగాఖాగారు (మునసిబు ప్రభువుగా కంటె ఒకమేలుచిన్న నంస్థ వాదినాయకునివలె వీరికిని ఘనతవహించిన అనుచరులుకెందు) బూలాభాయిదేశాయిగారితో భాషించిరట. సర్ ఫజ్లీహుసేనుగారు బూలాభాయిగారితోను భాయి పరమానందుగారితోను మాట్లాడిరట. అతిసౌందర్యముగల క్రొత్త శకమును నూతనరాజ్యాంగశాసనము అమలుకు కతపూర్వమే నిర్మాణము చేయువిషయమై భాషణలు మొగుచున్నవి. ఇప్పుడు దుఃఖములకైనటనిన సమ్మేళనము చేయువిషయమైమాడ ఆలోచనలు జరుగుచున్నవి. ముసల్మానులు జనసంఖ్యాధికారి అధికభాగము కోరము యుక్తనియోజన పద్ధతిచే ప్రతిఫలించునటులో దానికి అంగీకరించుటకు అనుకూలురుగనున్నట్లు కనబడుచున్నది.

అయితే ఇవితాత్కాలికమైన ఆలోచనమాత్రమే. కాని గాఖానుగారు మార్చి ఆఖరువరకు భారతదేశములోనే ఉండుదురుగనుక వారీవిషయమై నలుగురితో ఆలోచించి ఏదోఒకఫలితము తేవచ్చునని ఊహాంచుచున్నారు. మరియు మార్చిలో గాంధిమహాత్ముడు ఢిల్లీ రానున్నాడు. ఈఅవకాశముగూడ ఈ యత్నములకు ప్రోత్సాహకరమగునేమోయని ఆశకూడాగలదు.

పూర్వపుకాంగ్రెసు అధ్యక్షునిమరణము

౭౦ ఏండ్ల అయస్సు

సర్ దిన్షా ఇదులిజాచాగారు బొంబాయిలో తమయింటిలో ౧౯ ఫిబ్రవరినాడు ఉదయము రాత్రి ౮ ఓలకు చనిపోయినారు. ధువులను విడచి ప్రయత్నించెను కొన్ని నెలలనుండి వారు వార్ధక్యముచే బాధపడుచుండిరి. మరణమునకు ముందుకొన్ని నాళ్లనుండి వారి పరిస్థితి చాల శయా ఏదమయ్యెను.

గత ౧౦ ఏండ్లనుండి వారు ప్రజాహితజీవనములో పాల్గొనలేదు. కాని ఒకఅరవతాకాలము వారు బొంబాయినగరమునకు సంబంధించిన ప్రజాహితోద్యమముల దును భారతదేశమునకు సంబంధించి ప్రజాహితోద్యమముల దును చురుకుగా పనిచేసియుండిరి.

భారత జాతీయ కాంగ్రెసు మహాసభాస్థానములో వారొకరు వారు ౧౯౦౧లో కాంగ్రెసు సభకు అధ్యక్షులుగ నుండిరి.

వారు బొంబాయి కార్పొరేషను సభ్యులుగ చేసిన సహాయము వారిని ఆవారిని మరల మాడబోము.

సహారా ఎక్స్ట్రా

జయపూరు మహారాజులతో కాంగ్రెసునాయకుని రాయబారము

సంధిప్రతిక్షేము కలుగుట

సికార్: ఫిబ్రవరి ౧౯:—

జయపూరు సంస్థానాధిపతులతో బజాజ్ గారు క్రిందిని సంస్కరణము అవసరమనిరి.

(౧) జైలు పరిపాలనలో సౌమ్యత.

(౨) జాటులు, రాజపుత్రులు, మరి యితరులకు సంబంధించిన సంఘసంస్కరణములు.

(౩) జాటులు; రాజపుత్రులు, మరియితరులు ఆర్థికముగా అభివృద్ధి పొందుట కొకపద్ధతి నిర్ణయించి అవలంబించుట.

(౪) వ్యవసాయదారుల కష్టములపట్ల శ్రద్ధ వహించుట.

జయపూర్ సంస్థానాధికారు లిందుల కంగీకరించిరి. కాని ఈసంస్కరణములకు సుముఖులుగా నుండునంత విద్యాధికత ప్రజలకుబోధించవలెనని బజాజ్ గారు ప్రజానాయకులకు తెలిపిరి.

బజాజ్ గారి రాయబారము ఫలించునని ముందే అనుకొనబడెను. సంస్థానమునుండి వెడలగొట్టిన మూల్చందు అగర్వాల్ గారిని బజాజ్ గారితోపాటు సంస్థానములోనికి రానిచ్చుటే అందరు శుభసూచకముగా గ్రహించిరి. (యు.ప్రె.)

ప్యూకు అఫ్ యార్క్ గారికి క్రొత్త సన్మానాలు

లండన్: ౧౯—౨—౩౯

డ్యూకుఆఫ్ యార్క్ గారికి "నావికాదళ సర్వసేనాని"—సైన్యపుజనరలు— విమానదళపు చీఫ్ మార్షలు—పదవులు లభించినవి.

ZANDU Pharmaceutical

W Ltorksd., P. O. Box 5513 Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి. అన్నిరకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమందంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు, ఆయాసము, మలబద్ధము తొలగించును త్రాగుడు యొక్క అలవాటును తొలగించును

౧౪ పౌను బి. జి. రు ౨-౦-౦

౧ పౌను బి. జి రు ౧-౯-౦

౪ పౌను బి.జి రు ౦-౧౪-౦

మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్ప నివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును (ప్రిస్కురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చును)

౧ బుడ్డి బి జి. ౦-౧౩-౦

వి పి ఛార్జిలు ప్రత్యేకము.

కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షమును వీర్యము నుత్పత్తి పరచి బలమును, ఉత్సాహము నెకలుగజేయును. పథ్యములేనిమందు. క్షయ మొదలగువ్యాధులకు అద్భుత నివారిణి.

౧ పౌను బి జి రు ౫-౦-౦, ౪ పౌను బి జి. రు. ౨-౧౨-౦, ౦౧౦ పౌను బి. జి రు ౧-౯-౦

సోల్ ఏజంట్లు—డి. జె. పారెఖ్ అండ్ కో

జుమ్మామస్జిద్ సద్ద, సికింద్రాబాదు (దక్కన్)

బ్రాంచి:—డి. జే. పారెఖ్ అండుకో.

సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్

ది వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

కొలదిసంవత్సరములలోనె కంపెని అద్భుతముగా అభివృద్ధిగాంచినది.

మిక్కిలి సౌకర్యమైన, లాభకరమైన, నవీనపద్ధతులుగలవు.

మా పాలిసీకొరకు త్వరపడుడు!

నైజాం రాష్ట్రమంతటను జీతముపైనగాని, కమీషనుపైగాని పనిచేయుటకు పలుకుబడిగల యేజంట్లుకావలెను.

దరఖాస్తులు యీక్రింది చిరునామాకు పంపుడు:—

జి. పి. రావు,
రెప్రజెంటేటివు మేనేజరు

The Venus Assurance Co, Ltd
DELHI.

బ్రాంచిఆఫీసు మార్కెటుస్ట్రీటు, సికింద్రాబాదు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హైదరాబాదు, సికింద్రాబాదు.

మేము మాయీ రజతోత్సవ సంవత్సరములో వసూలునకై మా పరము గావచ్చు బిల్లులకు ఛార్జీలు ఉన్నను లేకున్నను క్రొత్తసంవత్సరము నుంచి వాటివసూలు రేట్లను చాలా తగ్గించినామని తెలుపుటకు ఆనందము కలుగుచున్నది

బిల్లుకు నాలుగుఅణాలు చొప్పున యిప్పుడుండుచార్జిని పూర్తిగతీసివేసితిమి. వసూలు చార్జీలు నూటికి 4 అణాలనుంచి నూటికి 2 అణాలకు తగ్గించబడినవి, కాని 1 బిల్లుకు కనీసపు చార్జి 4 అణాలు.

ఇందుచే మాఖాతాదారులు ఇంతకుముందుకంటె ఎక్కువబిల్లులు తెచ్చుటకు ప్రోత్సాహపడుదురని నమ్ముచున్నాము. హిందూదేశమంతటను 60 శాఖలను పేఆఫీసులనుగల్గి హిందూదేశములో ప్రధానముగ పేరుపొందుచున్నామే బ్యాంకువలన క్రొత్తఖాతాదార్లకు కావలసిన పనులు చౌకగాను నిరుపద్రవముగాను నెరవేరగలుగునని నచ్చచెప్పుచున్నాము.

ఇ. థామస్
(హైదరాబాదుదక్కన్) శాఖ ఏజంటు,

SOZINA

సోజీన

అంటువ్యాధి, పరమ రోగములకై రామబాణము

మొదటిమోతాదుతోనే మూత్రద్వారము నందలి మంటపోయిబాధ పూర్తిగ నయమగును. మూడుదినములుమందువాడిన చోసుపుసచ్చ మరకలుపోయి పూర్తిగ నయమగును. ఒక నెలలోపల ఉండిన రోగమైన ఒక సీసా చాలును. చిరకాలపు రోగమైన రెండుసీసాలమందు ఉపయోగించవలెను. ఒక సీసాలో మూడు దినములమందు తొమ్మిది మోతాదులుండును.

వెల సీసా ౧క రూ 2—8—0 పాకింగు టపాలఛార్జిలేరు.

హకీం జోహర్ వెల్లోరి

గరీబీఖానా, గోషామహల్, హైదరాబాదుదక్కన్.

ది మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడు

(ఆదర్శప్రాయమైన సంస్థానములోని ఆదర్శమైన జీవిత భీమా కంపెని)

హెడ్ ఆఫీసు. బెంగుళూరునగరము

సర్ మిర్జా యం. ఇస్మాయిలు, కె టి. (మైసూరుమంత్రి), సర్ కే వి పుట్టన్న శెట్టి, కీ|| శే|| సర్ హాజీయిస్మాయిలు సేటు, రావుబహదరు యం శ్యామరావు, రాజచారిత్ర విశారదరావు సాహెబు సి. హయవదనరావు, రాజమంత్ర ప్రవీణ యస్. పి. రాజగోపాలాచారిరావుబహదరు బి కే. గరుడాచారి యితరగొప్ప హిందూపుత్రులచే ఆశీర్వదించబడి, ప్రోత్సహించబడినది ట

మిస్టర్ హుమాయూను మీర్జా
మొదటి పట్టాదారుడు
బలీయమైన డైరెక్టరుల బోర్డు

భీదవారికి భాగ్యవంతులకు సమానముగా సరిపోవు ఆకర్షణీయమైన జీవిత భీమాపద్ధతులు ఈకంపెనియందు గలవు. ఇప్పుడు ఈకంపెని వ్యాపారము హైదరాబాదు సంస్థానమునకూడ నిర్వహించ దలచితిమి. లాభకరమైన మాచీఫు ఏజంటుపదవికి జీవితభీమా విషయములో తెలివితేటలుండి చురుకుగా పనిచేయువారు కావలెను.

నిజముగా తగుగుణమునకై వేచియున్నవారు యిప్పుడు మాతో ఉత్తరప్రత్యుత్తరము జరుపులాభమును నమ్మకముగా పొందవచ్చును. దరఖాస్తు ఆలోచించుట కుపయోగించు వివరములన్నియు వ్రాయవలయును.

వివరములకు వ్రాయుము:— ది జనరల్ మేనేజరు,

మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడు, శ్రీ నాగేశ్వర బిల్డింగ్సు,
శ్రీ నరసింహరాజ రోడ్డు, బెంగుళూరు సిటీ

చౌకరేట్లు చక్కనిపని

మదరాసునగరములోహాఫ్టోను లైను, రంగుబ్లాకులు-రబ్బరుస్టాంపులు, లెక్కసీళ్లకు పేరొందిన పరిశ్రమాలయము **రవిప్రాసెస్**

కేటలాగు ఉచితము 7/34. ఆదియప్పనాయకర్ వీధి సాహుకారిపేట, మదరాసు.

ఆంధ్రులకు
౨౦ లక్షల నిజాం
రాష్ట్రాంధ్రుల [illegible]
[illegible]
గోలకొండ [illegible]
[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాం రాష్ట్రము నందలి
జిల్లాలలోని ఆంధ్రుల
లో మీ వర్తకమునువృద్ధికి
సాధనము గోలకొండ
పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Monday 24—2—1936 | No. 80

హైదరాబాదులో సంతాననిరోధ వైద్యశాలా స్థాపనయత్నము

సంతాన నిరోధముయొక్క అవసరమునుగూర్చి వై. యం. సి. ఏ. లో ఉపన్యాసము

ఫిబ్రవరి ౧౫వ తేదీనాడు సాయంకాలము హైదరాబాదు వై.యం.సి.ఏ. భవనములో డాక్టర్ జయసూర్యాగారు సంతాననిరోధమును గురించి ఉపన్యసించుచు హైదరాబాదులోని ఇండియన్ మెడికల్ అసోసియేషను ఈవిషయములో ముందంజ వేయుచున్నదనియు, త్వరలో సంతాననిరోధమును కోరువారికి సలహాయిచ్చుటకై ఒక ప్రత్యేక వైద్యాలయము స్థాపించ బడనున్నదనియు తెలియజేసిరి.

"దేశములో ఆర్థికపరిస్థితులకును జనుల ఆరోగ్యమునకునుగల సంబంధము వైద్యులకు బాగుగా తెలియకుండుట విచారకరము. వైద్యాధికారులబాధ్యత ఎక్కువ. వారివశమున అప్పగించఁబడిన మానవులసంఖ్యయు ఎక్కువ. జనులసాంఘికారోగ్యమున్ను, మరణములసంఖ్యయు—ఈ రెంటికి సంబంధించిన సమస్యలతో పోరాడవలసియున్నది. అక్కడకొన్ని ఎలుకలను, ఇక్కడకొన్ని గోవులనుపట్టి పెద్ద పొడుగు నివేదికలు తయారుచేసినచాలదు. ప్రారంభించువిషయమే కానేకాదు. ఆరోగ్యమును గ్రహించుటయనగా సాధారణ మానవునిలో రోగమునకు లొంగకుండుశక్తిని గ్రహించుటయే. "జాతిసమితియొక్క ఉపసంఘము తయారుచేసిన "ఆరోగ్యము, ఆహారపుష్టి" అను నివేదికలో కోటిజనులును, అమెరికా సంయుక్త రాష్ట్రములలో అనేకులును, కడుపునిండ కూడులేక మాడిపోవు స్థితిలోనున్నట్లు చెప్పఁబడినది. పాశ్చాత్యదేశములందే అట్లున్నచో ఆసియా ఖండదేశములసంగతి నేమి చెప్పవలెను?"

"భారతదేశములో ఒకస్త్రీ తనయిద్దరు కొడుకులను, ఒకకూతురుని కూడుపెట్టలేనిచో చంపెనని ఒకవార్త వచ్చియుండెను. టాటా కంపెనీకి సంబంధించిన హీనన్‌గారు ఇటీవలనే ఆకంపెనీవారి గొప్పపారిశ్రామిక సంస్థలో పనివారు ఎట్లుకూడుచాలక నానాకష్టములుపడి చచ్చుచున్నారో చెప్పియున్నారు. హీనన్‌గారు పిల్లవాని కిచ్చుటకు తనదగ్గర పాలులేక అవస్థపడుచున్న ఒకయువతినిగూర్చి చెప్పియున్నారు. ఒక ఇంగ్లీషు పత్రికలో చెప్పఁబడినదిగదా, ఒకస్త్రీ యొంతో పరివిపరీతములలో నుండియు, ఆమెకు రెండింతలపాలు త్రాగవలసిన అవసరముకలదు. ఇంగ్లాండులోనే ఆహారము చాలకుండుట ఇట్లుండినచో భారతదేశపు సంగతినేమనవలెను! భారతదేశములో వ్యవసాయకుడు తనవృత్తిని లాభమునకైగాని, గొప్పతనమునకైగాని అవలంబించుచుండ లేదనియు, ఏదో పొట్టబోసికొనుటకు మాత్రమే అవృత్తిని పట్టుకొని యున్నాడనియు, చిన్నవయస్సులో మాగవడు కుటుంబభారమునుండి తప్పించుకొనుటకు వేరువచ్చును అతనికి లేకున్నదనియు రాయల్ అగ్రికల్చరల్ కమిషనువారు చెప్పియున్నారు. ఇంటికై అతడుభూమిని వదలుకొనుచున్నాడు. భూమికై అప్పులో దిగఁబడి బతుకుచున్నాడు. భారతదేశము ఆర్థిక స్వస్థతను కొన్నినాళ్ళకు కోల్పోయియున్నది. భారతీయ వర్తకవ్యాపార ఫెడరేషను (ఇండియన్ బ్యాంకింగు యన్క్వైరీకమిటీ) నివేదికలో వ్యవసాయకుడు అవసరమైనంత పంటకంటె ఎక్కువగానున్నవారి కష్టములను పారిశ్రామిక పద్ధతిచే అంతమొందింప వలెనని సూచించఁబడినది. సు. ౧౦౫ కోట్లకు మించియున్న భయంకర ఋణభారము రైతును శాశ్వతముగా బుద్ధిగసుని జేసియుంచినది. భూమిసేద్యము వల్లలాభమే లేకుండ పోవుచున్నది.

కూడులేక మాడుట

జనసంఖ్యా పరిగణనకమిషనువారి హెచ్చరిక వ్యాప్తిలో నుంచఁబడినది. ౧౯వ శతాబ్దములో భారతదేశజనసంఖ్య ౧౦ కోట్లుండినది అప్పటినుంచి నేటికి అది మూడింతలైనది. ౧౯వ శతాబ్దిలో ౩౦ కోట్ల ౩౦ లక్షలు, ఇప్పుడు అది ౩౫ కోట్ల ౨౦ లక్షలు ౧౯౪౧ నాటికి అది ౪౪ కోట్ల ౧౦ లక్షలు కాగలదు. భూమిలో పంటలు శాశ్వతముగ ఆగే లెక్కన వృద్ధిపొందుచుండజాలవు. ఒక నివేదికనుబట్టిచూచినచో బెంగాలులో ౭౦ లక్షల జనులు అకలుమాత్రమే తిని బ్రతుకుచున్నారు. తిండిచాలినంత లేనప్పుడు క్షయ, మలేరియా, గ్రహణి మున్నగురోగములువచ్చునని వేరేడాక్టరుగాని చెప్పను. నిజాం ప్రభుత్వ వైద్యశాఖా నివేదికనుబట్టిచూచినచో మరణములలో అధికభాగము (౧౦ వేలకు ౭౦౦౦ పంతున) జ్వరములవల్లనే జరుగుచున్నవి. ఈ సంఖ్య గుండెలను జల్లుమనిపించుచున్నది. కలరావల్లగాని ఇతరరోగములవలనగాని ఎప్పుడుగాని కొన్ని వందలమందికంటె ఎక్కువమంది మరణించియుండలేదు."

ఉపన్యాసము నింకను సాగించుచు జయసూర్యగారు తాను స్థానిక సంబంధములైన అంకెల ప్రమాణము చూపుటయందు ఎంతో శ్రద్ధవహించెడివాడననియు, కాని తాను ఎంత జాగ్రత్తగా చూచినను తనకు వైద్య నివేదికలలో చాల మరణముల సంఖ్యలు చిక్కలేదనియు, కాని ఏవో సందర్భవశాతున పోలీసుశాఖవారి నివేదికలలో అవి కనపడెననియు చెప్పిరి. ఆఅంకెలు పాశ్చాత్యదేశములలోకంటె ఎక్కువవేగముగ మనదేశములో మరణములు హెచ్చుచున్నట్లు చూపుచున్నవనిరి. అయినప్పటికిని నానాటికి క్షీణించుచున్నది. ఇన్ని అనర్థముల మధ్యలోనుండికూడ, సంతాననిరోధమును సూచించునప్పుడు జనులు దానివలన వ్యభిచారము హెచ్చునని ఘోషపెట్టుచున్నారు.

గ్రామములలో ఆరోగ్యస్థితి సామాన్యముగా తృప్తికరముగాలేదు. అవి చాల మురికిగానున్నవి. తక్కువమరణములకు కారణములకు వ్యాధుల నివారణకై ప్రయత్నములు చేయుచున్నప్పుడు, మానవ జీవితములకు వ్యర్థనష్టము నుండి ఏలతప్పించరాదు? క్షయ వ్యాధి చికిత్సకై ఆరోగ్యాశ్రమములుండఁగా సంతాన నిరోధ వైద్యాలయము లెందుకుండరాదు?

భారతదేశములో ౧౦కోట్ల వ్యవసాయకులు భూములు లేనివారై యున్నారనియు, వారి సంఖ్య ౧౯౨౧ లో ౪౯౦ లక్షల నుండియు క్రమక్రమముగా హెచ్చినదనియు చెప్పినారు. ప్రతివేయిమందిలో ౧౦౮ మందితల్లులు ప్రసూతి కష్టములచే మరణించుచున్నారు.

హైదరాబాదు రాష్ట్రము విషయమును గూర్చి చెప్పుచు జయసూర్యగారు దాయీలు ప్రసూతి సంఖ్యలకు చాలినంతమంది లేరనిరి. ౭౦౦ దాయీలున్నారనిన ఈరాష్ట్రములో ౭౦ మైళ్ళకు ఒక్కొక్కదాయి అనిఅర్థమైనది. వారు కష్టపడుచున్న వారికష్టములను తీర్చుటకు చాలరనిన ఎట్లు చెప్పవలెను? ప్రతి వేయిమంది స్త్రీలలోను ౧౦౦ మంది కాన్పులలో మరణించుచున్నారు.

ఈవిధముగా తల్లులు భయంకరమైన మరణముల పాలుగాకుండ సంతాననిరోధము మనదేశములో నాటుకలో నున్నది. వైద్యులును, హకీములును దేశీయభాషల పత్రికలకెదుపు కరపత్రిక గడియు కొన్ని మందులనుగూర్చి పెద్దపెద్ద సనదుపత్రములతో ప్రకటనలు చేయుచుందురు. విద్యావంతుల పుంసత్వము తగిపోవుచున్నది. ఎవరు బహిరంగముగా సంతాన నిరోధమును ఆక్షేపించుచున్నారో వారే చాలుగా సంతాననిరోధమునవలంబించుచున్నారు. ఆక్షేపణలు చేయువారిలో పరోక్షరీతిగా పెండ్లికాని స్త్రీలు, తిరువాన్కూరు స్త్రీల మహాసభలో ఇదే జరిగియుండెను. అందరును సంతాన నిరోధము చేసితీరవలెనని ఎవరుగాని నిర్బంధింపలేదు. తల్లులబాధ తప్పిపోవ గోరువారికి మాత్రమే ఈపద్ధతి ఉద్దేశింపఁబడినది. నీకు నాకు ఉండు ఆర్థిక కష్టములకు ఇది ఒక మేలుమందని తెలిసియున్నప్పుడు, అది మనచేతులలో నున్నప్పుడు సంఘమెవరు మనలను అది వాడకూడదని నిర్బంధించుటకు?"

తర్వాత మేజర్ యం. జి. నాయుడుగారుపన్యసించుచు జన్మనిగ్రహమను పేరుకంటె కాన్పునిరోధముఅనుట మంచిదనిరి. జన్మనిరోధమన్నచో ఒకవిధముగా జీవమునుచంపుట యను నర్థమువచ్చును. వారి అభిప్రాయము సాధారణముగా సంతాన నిరోధమునుగూర్చిన జ్ఞానమును వ్యాపింపజేయుటచే వ్యభిచారము వృద్ధిపొందునని పలువారులు చేయఁబడిన ఆక్షేపణకు తృప్తికరమైన సమాధానము నెవరును చెప్పియుండలేదు. ఇండియన్ మెడికల్ అసోసియేషనుయొక్క హైదరాబాదు శాఖవారు ఈసమస్యను పరిష్కరించు ప్రయత్నముల ప్రారంభించినందుకు మేజర్ నాయుడుగారు గభినందించిరి. వారికి చాలవరకు జయము సిద్ధించినదికాని క్రొత్తదిఅంటే గిట్టనందు తత్వమును, స్వతత్వమును పోగొట్టుటకై యింకను యత్నించవలసియే యున్నదనిరి.

ఉల్లిగడ్డలు జీర్ణశక్తికి సహాయకారులు

పచ్చి ఉల్లిగడ్డలలో సి-విటమిను ఎక్కువ. ఈ విటమిను ఉండుటచే రక్తవ్యాధికి లొంగరు. వాటిలో బి-విటమిను, జి-విటమినులుకూడ ఎక్కువగా నుండును. బి-విటమిను తిమిరివాతము రాకుండ జేయును. ఇది పెద్దలకు చిన్నలకును కూడ ముఖ్యము. పిల్లలు పెరుగుటకు చాల ముఖ్యము. జి-విటమినుకూడ అన్ని వయస్సులవారును పెరుగుటకు అవసరము. ఉల్లిగడ్డలలో ఏ-విటమిను పాలు చాలతక్కువ. కాని వాటిలో ఇనుమున్ను మరికొన్నిలోహములును కొద్దికొద్దిగా కలవు.

కొందరికి ఉల్లిగడ్డలు గిట్టవు. కాని వాటిని ఉపయోగించిన వంటకములను వారు, అందు ఉల్లిగడ్డ లుపయోగించబడినట్లు తెలియకున్నచో, గుచిగాతిందురు. ఉల్లిగడ్డలలో ఒక విధమైన చమురున్నది. అది దానివాసన గిట్టకుండ చేయునది.

ఈచమురు కొద్దిపరిమాణములో నున్నచో జఠరరసము నూరజేసి జీర్ణశక్తికి తోడ్పడును. ఎక్కువయైనచో జఠరమునకు దెబ్బ తగులును. ఈచమురు గాలికి ఆవిరియగును. ఉడకబెట్టినపుడు ఈచమురు ఎగిరిపోవును. ఉడకబెట్టిన ఎఱ్ఱగడ్డలు, ఉడికిననీటిని రెండుమూడుసారులు వాలపోయుచు, మరల వేరేనీటితో ఉడకనిచ్చినచో, మృదువుగా నుండుటకు కారణమదియే. ఇందువల్ల అవి కొందరికి సుళువుగా జీర్ణములగును. అట్లు పారబోసిననీటిలో కొద్దిగా లోహసంబంధములైన లవణము లుండును. అవి ఉల్లిగడ్డలనుండి వచ్చినవే. దానిని పులుసులోకి వాడుకొనవచ్చును.

మంచి ఎఱ్ఱగడ్డలు ప్రకాశమానముగాను పరిశుభ్రముగాను, గట్టిగానునుండును. వాటిపై పొరవలిచినచో పెళపెళమనుచు వీచుచుండును. "మొద్దు కోసలుగలవాటిని, జంటవాటిని పచ్చటిమొలకలు మొలచియున్నవాటిని వాడకూడదు. కోసలలో చెమ్మయుండుట యున్నట్లనని అర్థము. రంగువిషయములో ఎవరికేది ఇష్టమైన వారది వాడుకొనవచ్చును. తెల్ల ఉల్లిగడ్డలు కొంచెము మంచివి. ఒకమోస్తరు ప్రమాణములో నుండు గడ్డలైనచో ఉడికినపుడు విరిగిపోక గడ్డలుగా నిలిచియుండును.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.